www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

**తొలిఅడుగు, కథనానికి కదిలిన యంత్రాంగం**



3

హైదరాబాద్ | సంపుటి : 02 | సంచిక : 11 | గురువారం | 08 - 05 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 8 | వెల : 4



### బట్టబయలైన పాక్
## ఉగ్ర నెట్‌వర్క్

తొలిఅడుగు, న్యూఢిల్లీ : భారత్ లక్ష్యంగా కార్యకలాపాలు సాగిస్తున్న పాకిస్థాన్ ఉగ్రవాద మౌలిక సదుపాయాలను నిర్మూలించేందుకు చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' ద్వారా పాక్ ప్రేరేపిత ఉగ్రసంస్థల గుట్టు రట్టయింది. పాకిస్థాన్ సైన్యం, దాని నిఘా సంస్థ ఇంటర్-సర్వీసెస్ ఇంటెలిజెన్స్ (ఐఎస్ఐ) ప్రత్యక్ష మద్దతుతో నడుస్తున్న అనేక ఉగ్రవాద శిక్షణా కేంద్రాలు, స్థావరాల వివరాలు వెలుగులోకి వచ్చాయి. ఈ కథనం పాకిస్థాన్

2

# భారత్ లక్ష్యం
# ఉగ్రవాదులు మాత్రమే



- ఆపరేషన్ సిందూర్'తో పాకిస్థాన్‌కు గట్టి సమాధానం ఇచ్చామన్న రాజ్‌నాథ్ సింగ్
- రాత్రికి రాత్రే మన సైనికులు ఉగ్రవాద శిబిరాలపై సాహసోపేత దాడులు
- పహల్గామ్ దాడి సూత్రధారులనే లక్ష్యంగా చేసుకుని మట్టుబెట్టామని వెల్లడి



తొలిఅడుగు, న్యూఢిల్లీ : భారత సైనికులు చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' ద్వారా పాకిస్థాన్‌కు గట్టి గుణపాఠం చెప్పామని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. మన సైనికులు రాత్రికి రాత్రే అద్భుత పరాక్రమం ప్రదర్శించి, ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసి చరిత్ర సృష్టించారని కొనియాడారు. సరిహద్దు రహదారుల సంస్థ (బీఆర్ఓ) చేపట్టిన పలు ప్రాజెక్టులను ఆరు రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాలలో ప్రారంభించిన సందర్భంగా ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ, "మన సైనికులు రాత్రికి రాత్రే అసాధారణ ధైర్యసాహసాలు ప్రదర్శించారు. ఉగ్రవాద శిబిరాలపై అత్యంత సాహసోపేతమైన దాడులు చేసి తమ సత్తా చాటారు. ఈ ఆపరేషన్‌లో సాధారణ పౌరులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా, కేవలం ఉగ్ర శిబిరాలనే లక్ష్యంగా చేసుకున్నారు" అని వివరించారు. పహల్గామ్‌లో అమాయక పౌరుల మరణానికి కారణమైన ఉగ్రవాదులనే మట్టుబెట్టామని ఆయన తెలిపారు. దేశ భద్రతకు విఘాతం కలిగించే చర్యలను ఎట్టిపరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. ఈ ఆపరేషన్‌కు పూర్తి స్వేచ్ఛనిచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. దేశవ్యాప్తంగా మౌలిక సదుపాయాల కల్పనకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా గుర్తుచేశారు. భారత్ లక్ష్యం పాకిస్థాన్ కాదని, కేవలం ఉగ్రవాదులు మాత్రమేనని రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. "ధైర్యసాహసాలు ప్రదర్శించిన మన సైనికులకు నా ధన్యవాదాలు. సరిహద్దు

2

### నరేంద్ర మోదీ స్టేడియంను
## పేల్చేస్తాం



తొలిఅడుగు, న్యూఢిల్లీ : ప్రస్తుతం ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఉత్సాహంగా కొనసాగుతున్న వేళ, అహ్మదాబాద్‌లోని ప్రఖ్యాత నరేంద్ర మోదీ క్రికెట్ స్టేడియానికి బాంబు బెదిరింపు రావడం తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనతో భద్రతా వర్గాలు ఒక్కసారిగా అప్రమత్తమయ్యాయి. రాబోయే రోజుల్లో ఇక్కడ కీలక ఐపీఎల్ మ్యాచ్‌లు జరగనున్న నేపథ్యంలో ఈ

2

## భారత సైన్యంపై కేసీఆర్ ప్రశంసలు



తొలిఅడుగు, హైదరాబాద్ : ఆపరేషన్ సిందూర్ చేపట్టిన భారత సైన్యంపై మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రశంసలు కురిపించారు. ఒక భారతీయుడిగా తాను గర్వపడుతున్నానని ఆయన పేర్కొన్నారు. ఉగ్రవాదం సమూలంగా అంతం కావాల్సిందేనని ఆయన

2

## కేటగిరీ-2లో హైదరాబాద్, వైజాగ్



తొలిఅడుగు, అమరావతి : భారత్- పాక్ వార్ ప్రకంపనల నేపథ్యంలో ఢిల్లీ వేదికగా కేంద్ర హెూంశాఖ హైలెవల్ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా.. దాడులు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాలను 3 కేటగిరీలుగా విభజించారు. మెట్రో, డిఫెన్స్, పోర్ట్స్, ఎనర్జీ హబ్స్ వారీగా డివిజన్ చేశారు. ఈ

2

## 54 ఏళ్ల తర్వాత దేశవ్యాప్తంగా మాక్‌డ్రిల్స్



తొలిఅడుగు, అమరావతి : దేశవ్యాప్తంగా మాక్‌డ్రిల్స్ జరిగాయి. ఆపరేషన్ అభ్యాస్ పేరుతో దేశంలో మొత్తం 244 చోట్ల సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్స్ నిర్వహించారు. 54 ఏళ్ల తర్వాత భారత్ తొలిసారి యుద్ధ సన్నద్ధతపై మాక్ డ్రిల్స్ చేపట్టింది. హైదరాబాద్‌లో 4 చోట్ల సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్స్ నిర్వహించారు. సికింద్రాబాద్, గోల్కొండ, కంచన్‌బాగ్, మౌలాలిలో మాక్ డ్రిల్స్ కొనసాగాయి. అత్యవసర పరిస్థితుల్లో ఎలా వ్యవహరించాలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు అధికారులు.. పోలీసులు, ఫైర్, ఎస్డీఆర్ఎఫ్, వైద్య, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు. ఇక విశాఖలో రెండు చోట్ల సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్ జరిగింది. నేవీ, కోస్ట్ గార్డ్, ఆర్మీ అధికారులు ఇందులో పాల్గొన్నారు. ఎయిర్ రెయిడ్ సైరన్ వినిపించగానే బహిరంగ ప్రాంతాల్లో ఉన్న ప్రజలు సురక్షిత ప్రాంతాలకు

2

## రేషన్ కార్డుదారులకు గుడ్ న్యూస్



తొలిఅడుగు, హైదరాబాద్ : పాత రేషన్ కార్డుల్లో కొత్త సభ్యుల పేర్ల చేరికకు సంబంధించిన దరఖా స్తుల సంఖ్య పెరగడంతో ప్రభుత్వం ఈ ప్రక్రియను వేగవంతం చేసింది. ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల్లో దాదాపు 20 శాతం మేర పరిష్కరి ంచింది. అయితే మిగతా దరఖాస్తులను కూడా త్వరలోనే పరిష్కరిస్తామని పౌర సరఫరాల శాఖ అధికారులు తెలిపారు. ముఖ్యంగా గ్రేటర్ పరిధిలో ని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిరిగి జిల్లాల్లోనే పాత రేషన్ కార్డుల్లో కొత్త సభ్యుల చేర్పుల కోసం

2

## శత్రు మూకలను మట్టుబెట్టిన సోఫియా, ఖురేషి

- పాకిస్తాన్ ఉగ్రవాదులను నాశనం చేసిన మన వీర సైనికులు మరోసారి దేశం గర్వపడేలా చేశారు.
- 18 దేశాల బృందాల్లో ఆమె ఒక్కరే మహిళా నాయకురాలు కావడం విశేషం.



తొలిఅడుగు న్యూస్ నెట్వర్క్ : హల్గాం ఉగ్ర దాడికి బదులుగా భారత ఆర్మీ, ఎయిర్ ఫోర్స్, నేవీ బలగాలు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ విజయవంతంగా పూర్తైంది. పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్ లోని ఉగ్ర శిబిరాలపై భారత సైన్యం మెరుపు దాడులకు దిగింది. 9స్థానాల్లో 9షార్ట్స్ తో ఉగ్రమూకను మట్టుబెట్టింది. భారత సైన్యం చేతిలో సుమారు 30 మందిని హతమయ్యారు. ఆపరేషన్ సింధూర్ అనంతరం భారత సైన్యం మీడియా సమావేశం ద్వారా వివరాలను వెల్లడించింది. భారత సైన్యంలో ఉన్నత స్థాయి మహిళా అధికారులు కల్నల్ సోఫియా ఖురేషీ (ఇండియన్ ఆర్మీ), వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ (ఎయిర్ ఫోర్స్) కలిసి మాట్లాడారు. అయితే, ఈ ఆపరేషన్ లో పాల్గొన్న కల్నల్ సోఫియా ఖురేషీ ఎవరో

2

### సమ్మక్క-సారక్క ప్రాజెక్టులకు
## నీటి కేటాయింపులు జరపండి



తొలిఅడుగు, హైదరాబాద్ : పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, సమ్మక్క-సారక్క బ్యారేజీ ప్రాజెక్టులకు వేగంగా నీటి కేటాయింపులు జరపాలంటూ సీడబ్ల్యూసీ చైర్మన్ అతుల్ జైన్‌ను నీటిపారుదల మంత్రి ఉత్తమ్ కోరారు. అంతరాష్ట్ర నీటి నిర్వహణ, మౌలిక సదుపాయాల భద్రత, పోలవరం ప్రాజెక్టు బ్యాక్‌వాటర్ ప్రభావం,

2

# భారత్ లక్ష్యం ఉగ్రవాదులు మాత్రమే

మొదటిపేజీ తరువాయి




రాష్ట్రాల విషయంలో పూర్తి అప్రమత్తతతో వ్యవహరిస్తున్నాం" అని ఆయన పేర్కొన్నారు. పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో భారత్–పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు పెరిగిన తరుణంలో, భారత సైన్యం ప్రతీకార చర్యలు చేపట్టింది.

సీమాంతర ఉగ్రదాడులకు కుట్రపన్నినట్లు భావిస్తున్న మొత్తం తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై సైన్యం పూర్తి కచ్చితత్వంతో దాడులు నిర్వహించినట్లు భారత ప్రభుత్వం వెల్లడించింది. ఈ దాడుల్లో పాకిస్థాన్ సైనిక సదుపాయాలపై ఎలాంటి దాడి జరగలేదని, తద్వారా ఉద్రిక్తతలు మరింత పెరగకుండా జాగ్రత్తలు తీసుకున్నామని ప్రభుత్వం స్పష్టం చేసింది.

# స్టేడియంను పేల్చేస్తాం

మొదటిపేజీ తరువాయి

పరిణామం ప్రాధాన్యతను సంతరించుకుంది. గుజరాత్ క్రికెట్ అసోసియేషన్ అధికారిక ఈమెయిల్ చిరునామాకు గుర్తు తెలియని వ్యక్తుల నుంచి ఓ బెదిరింపు సందేశం అందినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. 'మేము మీ స్టేడియంను పేల్చివేస్తాం' అనే హెచ్చరికతో కూడిన ఈ మెయిల్‌ను 'పాకిస్థాన్' పేరుతో పంపినట్లు సమాచారం. ఈ బెదిరింపును అధికారులు తీవ్రంగా పరిగణిస్తున్నారు. ముఖ్యంగా, 'ఆపరేషన్ సిందూర్' పరిణామాల తర్వాత ఈ తరహా హెచ్చరిక రావడంతో భద్రతా ఏజెన్సీలు మరింత అప్రమత్తంగా వ్యవహరిస్తున్నాయి. గుజరాత్ పోలీసులు, సైబర్ క్రైమ్ నిపుణుల బృందం ఈమెయిల్ మూలాలపై దర్యాప్తు ప్రారంభించాయి. బెదిరింపు మెయిల్ ఎక్కడి నుంచి పంపారనే విషయాన్ని సాంకేతిక పరిజ్ఞానంతో ట్రేస్ చేసేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం నరేంద్ర మోదీ స్టేడియం పరిసర ప్రాంతాలతో పాటు, స్టేడియం లోపల కూడా భద్రతా ఏర్పాట్లను గణనీయంగా పెంచారు.

# శత్రు మూకలను మట్టుబెట్టిన సోఫియా, ఖురేషి

మొదటిపేజీ తరువాయి

తెలుసా..? సోఫియా ఖురేషి ఆపరేషన్ సింధూర్‌లో పాల్గొన్నారు. పాకిస్తాన్ ఉగ్రవాదులను నాశనం చేసిన మన వీర సైనికులు మరోసారి దేశం గర్వపడేలా చేశారు. ఈ ఆపరేషన్ సింధూర్‌లో ముస్లిం మహిళా సైనికాధికారి సోఫియా ఖురేషి కూడా పాల్గొన్నారు.కల్నల్ సోఫియా ఖురేషి విలేకరుల సమావేశంలో వైమానిక దాడి గురించి సమాచారం ఇచ్చారు. ఆపరేషన్ సింధూర్ గురించిన పూర్తి వివరాలను వెల్లడించారు. ఖురేషి విలేకరుల సమావేశంలో కల్నల్ సోఫియా మాట్లాడుతూ, "అమాయక పర్యాటకులు, వారి కుటుంబాలకు న్యాయం చేయడానికి ఆపరేషన్ సింధూర్ ప్రారంభించినట్టుగా వెల్లడించారు.గుజరాత్‌లోని వడోదరకు చెందిన ఖురేషి సోఫియా భారత సైన్యంలో లెఫ్టినెంట్ కల్నల్ హోదాలో ఉన్న అధికారి. ప్రస్తుతం ఆమె సిగ్నల్ కార్ప్స్‌లో సేవలందిస్తున్నారు. భారత సైన్యంలో తొలి మహిళా అధికారిణి ఖురేషి సోఫియా. 2016లో నిర్వహించిన ఎక్సర్సైజ్ ఫోర్స్ 18 అనే అంతర్జాతీయ సైనిక గ్రూపులో ఆమె భారత బలగాలకు నాయకత్వం వహించారు. అందులో పాల్గొన్న 18 దేశాల బృందాల్లో ఆమె ఒక్కరే మహిళా నాయకురాలు కావడం విశేషం.ఐక్యరాజ్యసమితి శాంతి బలగాల్లో కూడా ఆరేళ్ల పాటు సోఫియా ఖురేషి తన సేవలందించారు. 2006లో కాంగోలో జరిగిన మిషన్‌లో ఆమె కీలక పాత్ర పోషించారు.

ఆపరేషన్ సింధూర్ తర్వాత మీడియాలో మాట్లాడిన ఖురేషి 'పహల్‌గామ్ మృతులకు న్యాయం చేసేందుకే ఈ ఆపరేషన్ అన్నారు.

# భారత సైన్యంపై కేసీఆర్ ప్రశంసలు

మొదటిపేజీ తరువాయి

అభిప్రాయపడ్డారు. "భారత సైన్యం ప్రదర్శించిన సైనిక పాటవానికి ఒక భారతీయుడిగా నేను గర్వపడుతున్నాను" అని సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ఉగ్రవాదం, ఉన్మాదం ఏ రూపంలో ఉన్నా, ఏ దేశంలో ఉన్నా అది ప్రపంచ మానవాళికి తీవ్ర నష్టం కలిగిస్తుందని, దాని వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని ఆయన స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని కచ్చితంగా అంతమొందించాలని ఉద్ఘాటించారు. ప్రపంచ శాంతి, సామరస్యాలు నెలకొనాలంటే ఉగ్రవాద నిర్మూలనకు సానుకూల దృక్పథంతో ఆలోచించే ప్రపంచ శక్తులన్నీ ఏకతాటిపైకి రావాలని కేసీఆర్ పిలుపునిచ్చారు. అప్పుడే ఉగ్రవాదాన్ని సమర్థవంతంగా ఎదుర్కొని, శాంతిని స్థాపించగలమని తెలిపారు. భారత సైన్యం ఎంతటి వీరోచితంగా దాడులు నిర్వహించిందో, అంతే అప్రమత్తతతో దేశ రక్షణ విధుల్లో నిమగ్నమై ఉండాలని కేసీఆర్ ఆకాంక్షించారు. దేశ రక్షణ విషయంలో తామెవరికీ తీసిపోమని నిరూపించేలా మన సైనికులకు అపారమైన శక్తి సామర్థ్యాలు ఉండాలని తాను భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నట్లు ఆయన వివరించారు.

# బట్టబయలైన పాక్ ఉగ్ర నెట్‌వర్క్

మొదటిపేజీ తరువాయి

భూభాగం, పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓజేకే)లో విస్తరించిన ఈ ఉగ్రవాద నెట్‌వర్క్ స్వరూపాన్ని వివరిస్తుంది.

పాకిస్థాన్ సైన్యం, ఐఎస్ఐలు లష్కరే తోయిబా (ఎల్ఈటీ), జైషే మహ్మద్ (జేఈఎం), హిజ్బుల్ ముజాహిదీన్ (హెచ్ఎం) వంటి పలు భారత వ్యతిరేక ఉగ్రవాద సంస్థలకు రహస్యంగా మద్దతు ఇస్తున్నాయని విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ఈ సంస్థలకు ఆర్థిక, రవాణా, సైద్ధాంతిక, సైనిక సహకారాన్ని పాక్ సైన్యం క్రమపద్ధతిలో అందిస్తోంది, ఇందులో భాగంగా ప్రత్యక్ష పోరాట శిక్షణ కూడా ఇస్తున్నట్లు సమాచారం. ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ (ఎఫ్ఏటీఎఫ్) ఆంక్షల నేపథ్యంలో, పాకిస్థాన్ సైన్యం జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాద స్వరూపాన్ని మార్చే ప్రయత్నం చేసింది. ఎల్ఈటీ, జేఈఎం వంటి నిషేధిత ఉగ్రవాద సంస్థలకు 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్' (టీఆర్ఎఫ్), 'పీపుల్స్ యాంటీ–ఫాసిస్ట్ ఫ్రంట్' (పీఏఎఫ్ఎఫ్), 'కశ్మీర్ టైగర్' వంటి కొత్త పేర్లను పెట్టింది. ప్రపంచ ఉగ్రవాద నిఘా సంస్థల ఆగ్రహాన్ని తప్పించుకోవడానికి, ఉగ్రవాదాన్ని స్థానికంగా జరుగుతున్న ప్రతిఘటనగా చిత్రీకరించడానికి ఈ చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది. పాకిస్థానీ సైనిక అధికారులు తరచూ ఈ ఉగ్రవాద సంస్థల శిక్షణా శిబిరాలను సందర్శిస్తూ, శిక్షణా కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు. ఎల్ఈటీ, జేఈఎం వంటి ఉగ్రవాద బృందాలకు పాకిస్థాన్, పీఓజేకేలలో తమ కార్యకలాపాలను నిర్వహించడానికి ప్రభుత్వ సౌకర్యాలలో రహస్యంగా మౌలిక సదుపాయాలు కల్పించారు. అనేక శిక్షణా శిబిరాలు (మర్కజ్‌లు), నిర్లిప్త దళాలు ( డిటాచ్ మెంట్స్), లాంచ్ ప్యాడ్స్... ప్రస్తుతం సైనిక సౌకర్యాలు, కంటోన్మెంట్‌లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సమీపంలో నడుస్తున్నాయి. ఉదాహరణకు, సర్జల్ – తెహ్రా కలాన్ (జేఈఎం), మెహమూనా జోయా – సియాల్‌కోట్ (హెచ్ఎం) వంటి డిటాచ్ మెంట్స్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ప్రాంగణంలో పనిచేస్తూ, ఉగ్రవాద కార్యకలాపాలకు అవసరమైన ముసుగును అందిస్తున్నాయి.



ఉగ్రవాద బృందాలకు సాంకేతిక నిఘాను తప్పించుకోవడానికి లాంగ్ రేంజ్ /అల్ట్రా సెట్‌లు, డిజిటల్ మొబైల్ రేడియో వంటి సైనిక శ్రేణి కమ్యూనికేషన్ పరికరాలను అందించారు. పాకిస్థాన్ సైన్యం, సరిహద్దు వెంబడి, నియంత్రణ రేఖ (ఎల్ఓసీ) వెంబడి పాక్–టీఎస్పీ సిగ్నల్‌ను బలోపేతం చేస్తూ, చొరబడిన ఉగ్రవాదులకు సహాయం చేస్తోంది. సర్జల్ – తెహ్రా కలాన్‌లోని నిర్లిప్త దళం, చొరబడిన ఉగ్రవాదులతో ప్రణాళిక, సమన్వయం కోసం హై–ఫ్రీక్వెన్సీ కమ్యూనికేషన్ సెటప్‌ను కలిగి ఉంది.

డిటాచ్ మెంట్స్, లాంచ్ ప్యాడ్స్ ఆయుధ శిక్షణ కార్యకలాపాలు, మతపరమైన బోధనలకు విస్తృతంగా ఉపయోగించబడుతుండగా, నిధులు సమకూర్చడం, ప్రచారం, విస్తరణ వంటి ఇతర సహాయక కార్యకలాపాలు మురిడ్కేలోని మర్కజ్ తైబా (ఎల్ఈటీ), బహవల్పూర్‌లోని మర్కజ్ సుభాన్ అల్లా (జేఈఎం) వంటి దేశంలోని సురక్షిత ప్రాంతాల్లో ఉన్న పెద్ద సౌకర్యాలలో పాకిస్థానీ యంత్రాంగం మద్దతుతో జరుగుతున్నాయి. ఈ మర్కజ్‌లు ఉగ్రవాద సంస్థల ప్రధాన కమాండర్లకు నివాసాలుగా మాత్రమే కాకుండా, తీవ్రవాద బోధనలకు, నిఘా, ఆయుధాల వినియోగం వంటి వివిధ శిక్షణా కోర్సులకు కేంద్రాలుగా కూడా పనిచేస్తున్నాయి. అదేవిధంగా, మర్కజ్ అబ్బాస్ కోట్లీ (జేఈఎం), మర్కజ్ అహ్లే హదీస్, బర్నాలా (ఎల్ఈటీ) వంటి శిబిరాలు మతపరమైన బోధనలకు, కొత్తవారిని చేర్చుకోవడానికి, చొరబాట్లతో సహా ఉగ్రవాద కార్యకలాపాలను ప్లాన్ చేయడానికి స్థావరాలుగా విస్తృతంగా ఉపయోగించబడుతున్నాయి. ఉగ్రవాద సంస్థలకు రవాణా, ఆర్థిక సహాయం మరియు కార్యాచరణ స్థావరాలను అందించడంతో పాటు, పాకిస్థాన్ సైన్యం ఉగ్రవాదుల శిక్షణను వ్యూహాత్మకంగా సులభతరం చేస్తోంది.

# కేటగిరీ–2లో హైదరాబాద్, వైజాగ్

మొదటిపేజీ తరువాయి

లెక్కన.. కేటగిరి–1లో దేశ రాజధాని ఢిల్లీ, మహారాష్ట్రలోని తారాపూర్ న్యూక్లియర్ ప్లాంట్‌ను చేర్చారు. ఢిల్లీలో దాదాపు అన్ని విభాగాల ప్రధాన కార్యాలయాలు ఉండడంతో అదే పాకిస్తాన్‌కు మెయిన్ టార్గెట్‌గా భావించే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఢిల్లీ, ముంబై, చెన్నై, సూరత్, వడోదరతో పాటు.. అణు విద్యుత్ కేంద్రాలు ఉన్న పలు నగరాలు కేటగిరి–1లో ఉన్నాయి. తెలుగు రాష్ట్రాలకు చెందిన హైదరాబాద్, వైజాగ్‌లు కేటగిరి–2లో ఉండడం ఆందోళన కలిగిస్తోంది. ఒకవేళ యుద్ధమే ప్రారంభమైతే.. పాకిస్తాన్ ప్రధానంగా టార్గెట్ చేసే ప్రాంతాల్లో హైదరాబాద్, విశాఖ ఉండడంతో ఆయా ప్రాంతాల్లో అధికార యంత్రాంగం అలెర్ట్ అవుతోంది. హైదరాబాద్‌లో రక్షణ పరిశోధన రంగాలకు చెందిన , హిందుస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్, భారత్ డైనమిక్స్ లిమిటెడ్, డిఫెన్స్ మెటలర్జికల్ రీసెర్చ్ లాబొరేటరీ, అడ్వాన్స్‌డ్ హైపర్‌సోనిక్ విండ్ టన్నెల్, ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, ఎయిర్ ఫోర్స్ అకాడమీ.. లాంటి అనేక రక్షణ రంగానికి చెందిన సంస్థలు ఉన్నాయి. ఇవి అగ్ని, పృథ్వీ, ఆకాశ్, బ్రహ్మోస్ వంటి క్షిపణుల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ క్రమంలోనే.. కేటగిరీ–2 హిట్‌లిస్ట్‌లో హైదరాబాద్ ఒకటిగా చేరింది. మరోవైపు.. యుద్ధం వస్తే కేటగిరీ–2 హిట్‌లిస్టులో విశాఖపట్నం కూడా ఉండడం హాట్‌టాపిక్‌గా మారుతోంది. విశాఖలోనూ భారత రక్షణ రంగానికి చెందిన సంస్థలు ఉండడంతో కీలకంగా స్థానాన్ని సంపాదించింది. ప్రధానంగా.. విశాఖ తూర్పు నౌకా కమాండ్‌కు ప్రధాన కేంద్రంగా ఉంది. ఇది ఇండియన్ నేవీలో అతి ముఖ్యమైన కమాండ్‌లలో ఒకటిగా ఉంది. దీని ద్వారా తూర్పు తీరం, బంగాళాఖాతంలో సముద్ర రక్షణ కార్యకలాపాలు నిర్వహించబడతాయి. హిందుస్తాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్, నావల్ సైన్స్ అండ్ టెక్నాలజీ లాబొరేటరీ, నావల్ డాక్‌యార్డ్, మేనేజ్‌మెంట్ అండ్ ఆర్మమెంట్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ లాంటి కీలక సంస్థలు ఉన్నాయి. వీటితోపాటు విశాఖలో యుద్ధ విమానాలు, నౌకలు, హెలికాప్టర్ల కోసం పరికరాల తయారీ పరిశ్రమను స్థాపించేందుకు ప్రణాళికలు రూపొందిస్తోంది. దీనిలోనే.. సైబర్ టెక్నాలజీ అభివృద్ధి చేసేందుకు కసరత్తు చేస్తోంది.

# 54 ఏళ్ల తర్వాత దేశవ్యాప్తంగా మాక్‌డ్రిల్స్

మొదటిపేజీ తరువాయి

వెళ్లడం.. ఇళ్లలో ఎలక్ట్రికల్ పరికరాలు, లైట్లు, స్టవ్‌లు ఆపేసి, చెవులు గట్టిగా మూసుకుని సురక్షిత స్థానాల్లో తల దాచుకోవడంలాంటి వాటిపై అవగాహన కల్పించారు అధికారులు. ఈ సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్స్‌లో సైరన్ అత్యంత కీలకమైంది. దీనిద్వారా గగనతల దాడుల హెచ్చరిక వ్యవస్థల సామర్థ్యాన్ని అంచనా వేస్తారు. వాయుసేనతో హాట్‌లైన్, రేడియో కమ్యూనికేషన్‌ను వినియోగంలోకి తెచ్చేందుకు, కంట్రోల్ రూమ్‌లు, షాడో కంట్రోల్ రూమ్‌ల పనితీరును పరీక్షించేందుకు ఉపయోగిస్తారు. 1971లో భారత్–పాక్.. అంతకుముందు 1962లో భారత్ –చైనా మధ్య యుద్ధ సమయంలో మాక్‌డ్రిల్ నిర్వహించారు. మళ్లీ 54ఏళ్ల తర్వాత దేశవ్యాప్తంగా మాక్‌డ్రిల్స్ జరుగుతున్నాయి. మాక్‌డ్రిల్‌తో ప్రజలెవరూ ఆందోళన చెందొద్దని సూచించారు పోలీసులు. స్కైలాబ్ సమయంలో లేనిపోని అపోహలతో ప్రజలు భయపడ్డారని గుర్తు చేస్తున్నారు. కేవలం అవగాహన కోసమే మాక్ డ్రిల్స్ జరుగుతున్నాయన్న విషయం గుర్తుంచుకోవాలన్నారు.




# రేషన్ కార్డుదారులకు గుడ్ న్యూస్



మొదటిపేజీ తరువాయి

తెలుస్తోంది. కేవలం గ్రేటర్ పరిధిలోని మూడు లక్షలపైగా దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు సమాచారం. అయితే గత ప్రభుత్వం నాటి నుంచే రేషన్‌కార్డులలో కొందరి సభ్యుల పేర్లు తొలగింపు కొనసాగుతున్నప్పటికి.. కొత్త సభ్యుల చేరిక ప్రక్రియ మాత్రం అందుబాటులో లేకుండాపోయింది. దీంతో పాటు ఉమ్మడి కుటుంబాలు రెండుగా విడిపోవడం, వివహారాలు జరగడంతో కుటుంబాల్లోకి కొత్త సభ్యులు చేరడం వంటి వాటితో ఈ సంఖ్య మరింత పెరిగిపోయింది.

# నీటి కేటాయింపులు జరపండి

మొదటిపేజీ తరువాయి

బ్యాక్‌వాటర్ ప్రభావం, తెలంగాణకు నీటి కేటాయింపులపై మంత్రి ఉత్తమ్ బుధవారం ఢిల్లీలో అతుల్ జైన్‌తో భేటీ అయ్యారు. పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుకు మొత్తం 90 టీఎంసీల నీటి కేటాయింపులు జరపాలని, మొదటి దశలో 45 టీఎంసీలు వెంటనే మంజూరు చేయాలని ఉత్తమ్ కోరారు. సమ్మక్క–సారక్క బ్యారేజీని దేవాదుల ఎత్తిపోతల పథకం, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు (దశలు 1, 2) కింద దాదాపు 5.55 లక్షల హెక్టార్లకు సాగు నీరందించేలా రూపొందించామని.. ఆ ప్రాజెక్టుకు 44 టీఎంసీలను కేటాయించాలన్నారు. కృష్ణా నది జలాలను ఏపీ అక్రమంగా మళ్లిస్తోందని.. నీటి ప్రవాహాన్ని పర్యవేక్షించడానికి నది వెంట టెలిమెట్రీ పరికరాలను ఏర్పాటు చేయాలని కోరారు. కాళేశ్వరంపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఇటీవల ఇచ్చిన నివేదికలో మేడిగడ్డ బ్యారేజీ మాత్రమే కాకుండా అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణం, డిజైన్ తదితరాలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిందన్నారు. ఈ ప్రాజెక్టు విషయమై తమతో కలిసి పనిచేయాలని.. పునరుద్ధరణ, పరిరక్షణకు దిద్దుబాటు చర్యలపై సలహాలివ్వాలని విజ్ఞప్తి చేశారు.

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# నిబద్ధతగల ఉద్యమ నేత రవీందర్ యాదవ్

- విధేయతకు కట్టుబడి ఉన్న రవీందర్ యాదవ్
- భవిష్యత్తులో రాజకీయంగా గొప్ప అవకాశం ఉంది.
- పార్టీ కార్యక్రమాల తీరు అద్భుతం
- మాజీ మంత్రి హరీష్ రావు ప్రశంసలు
- హరీష్ రావును మర్యాదపూర్వకంగా కలిసిన రవీందర్ యాదవ్
- సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి
- పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తాం
- ఏ బాధ్యత ఇచ్చినా సంతోషంగా పని చేస్తాం
- బీఆర్ఎస్ ను అధికారంలోకి తీసుకురావడమే మా లక్ష్యం
- బీఆర్ఎస్ సీనియర్ నేత రవీందర్ యాదవ్ వెల్లడి



శేరిలింగంపల్లి / తొలిఅడుగు : తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో ముందున్నది రవీందర్ యాదవ్ అని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ లోని హరీష్ రావు నివాసంలో రవీందర్ యాదవ్ అయనను కలిశారు. ఈ సందర్భంగా హరీష్ రావు ఉద్యమ సందర్భాలను గుర్తు చేసి రవీందర్ యాదవ్ విద్యార్థి ఉద్యమాల నుంచి ఇప్పటి వరకు గులాబీ పార్టీ కోసం ముందుంటున్నాడని ఆయన కృషిని కొనియాడారు. ఈ సారి ఖచ్చితంగా రవీందర్ యాదవ్ కు పార్టీలో సముచిత స్థానం లభిస్తుందని హరీష్ రావు అన్నారు. శేరిలింగంపల్లి లో నిత్యం గులాబీ పార్టీ కోసం కృషి చేస్తున్న ఆయన తీరు పట్ల హరీష్ రావు ప్రశంసించారు. ఎట్టి పరిస్థితుల్లో రవీందర్ యాదవ్ కు గౌరమైన స్థానం లభిస్తుందని ఇదే స్ఫూర్తితో పని చేయాలని ఆయన అన్నారు. కష్టకాలంలో కూడా పార్టీ కోసం కృషి చేస్తూ నిబద్ధత గల ఉద్యమ నేతగా పార్టీ కోసం అహర్నిశలు కృషి చేయడం అభినందనీయమన్నారు. ఉద్యమ స్ఫూర్తితో శేరిలింగంపల్లిలో పార్టీ కోసం ముందుండి పోరాడాలని బీఆర్ఎస్ నేత రవీందర్ యాదవ్ కు మాజీ మంత్రి, భారాస సీనియర్ నేత హరీష్ రావు సూచించారు. పార్టీలో మంచి భవిష్యత్ ఉంటుందని, త్వరలో జరిగే పదవుల పంపకాల్లో అవకాశం దక్కనుందని వెల్లడించారు. హైదరాబాద్ లోని హరీష్ రావు నివాసంలో ఆయనను రవీందర్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సైతం పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యేతో జరిగిన వివాదం నాటి సంఘటనలను గుర్తు చేసుకున్నారు. రవీందర్ యాదవ్ ముందుండి పోరాడారని హరీష్ రావుకు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వివరించారు. స్థానికంగా మంచి పేరున్న యువనేతగా రవీందర్ యాదవ్ ఎదుగుతున్నారని కొనియాడారు. అనంతరం మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ.. శేరిలింగంపల్లిలో భారాస పార్టీనే రానున్న ఎన్నికల్లో విజయం సాధిస్తుందన్నారు. శేరిలింగంపల్లిలోని ఉద్యమకారులకు అన్యాయం జరిగిందని, మరోసారి అలాంటి పొరపాట్లు జరగవని వెల్లడించారు. ప్రజా సమస్యలపై పోరాడాలని రవీందర్ యాదవ్ కు సూచించారు. త్వరలోనే గుడ్ న్యూస్ ఉంటుందని చెప్పారు. పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తున్న తీరు అద్భుతమని ప్రశంసలు కురిపించారు. ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. పార్టీ కార్యక్రమాలను మరింత ప్రజల్లోకి తీసుకువెళ్లనున్నట్లుగా తెలిపారు. పార్టీ గెలుపు కోసం నిరంతరం శ్రమిస్తామని స్పష్టం చేశారు. ఎంత మంది పార్టీలు మారినా రానున్న అన్ని ఎన్నికల్లో భారాస గెలుపును ఎవరూ ఆపలేరని రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. పార్టీ ఏ బాధ్యత ఇచ్చిన సంతోషంతో పని చేస్తామని వెల్లడించారు.

## .పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి విరాళం

- చలివేంద్రంలో మజ్జిగ పండ్ల పంపిణీ - యువ న్యాయవాది ప్రత్తిపాటి మాధవ్




పటాన్‌చెరు తొలిఅడుగు: ఇంద్రేశం ఆరతి నగర్ కాలనీయందు నిర్మాణ దశలో ఉన్న శ్రీ పోచమ్మ తల్లి ఆలయ శిఖర నిర్మాణమునకు యువ న్యాయవాది ఆరతి నగర్ కాలనీ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రత్తిపాటి మాధవ్ ఒక లక్ష 11 వేల 999 రూపాయలు విరాళాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న సీనియర్ న్యాయవాదులు సింగారం రాం ప్రకాష్, సింగారం ఓంప్రకాష్ చేతుల మీదుగా ఆలయ కమిటీ ప్రెసిడెంట్,సభ్యులకు చెక్కును అందజేశారు.

అనంతరం అడ్వకేట్ మాధవ్ ఏర్పాటుచేసిన చలివేంద్ర శిబిరంలో పాదచారులకు స్థానికులకు మజ్జిగ,పండ్ల పంపిణీ చేశారు.ఆధ్యాత్మికతను పెంపొందించే క్రమంలో మాధవ్ చేస్తున్న సేవలను న్యాయవాది ఓం ప్రకాష్ కొనియాడారు నిరంతరం ప్రజాసేవ కోసం పరితపించే మాధవ్ కు, కాలనీకి అండగా ఉంటామని ఆలయ నిర్మాణ విషయంలో సింగారం లా అసోసియేట్స్ సహకారం ఉంటుందని సింగారం బ్రదర్స్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది పట్నం ఉమాపతి ఆలయ కమిటీ సభ్యులతోపాటు స్థానికులు పాల్గొన్నారు.




# తొలిఅడుగు కథనానికి కదిలిన యంత్రాంగం

- ఆదమరిస్తే ..అంతేసంగతి శీర్షికకు స్పందన
- మరమ్మత్తులు చేపట్టిన అధికారులు



బొల్లారం / తొలిఅడుగు : తొలిఅడుగు కథనానికి అధికారులు స్పందించారు. ప్రధానరహదారిలో ప్రమాదకరంగా మారిన డ్రైనేజీ గుంతపై తొలి అడుగు కథనాన్ని ప్రచురించింది. “ఆదమరిస్తే ..అంతే సంగతి శీర్షికన” ప్రచూరితం కావడంతో అదికారుల్లో కదిలిక వచ్చింది. దీంతో కింది స్థాయి సిబ్బందికి ఆదేశాలు జారీ చేయడంతో వార్త కథనం తెలిసిన రెండు గంటల్లోపే మరమ్మత్తు పనులు ప్రారంభించారు. బొల్లారం నుంచి బాచుపల్లి వెళ్లే ప్రధాన రహదారులో డ్రైనేజి పై కప్పు పూర్తి స్థాయిలో శిథిలావస్థకు చేరి గుంతలా మారింది. ఎవరైనా కాలినడక వెళ్లే వారు గమనించకపోతే అందులో పడిపోయేలా ప్రమాదకరంగా మారింది. అలాగే వాహనాదారులు సైతం ఆ గుంతను గమనించకుండా వెళ్తే పెద్ద ప్రమాదాలు జరిగే అవకాశం ఉండేది. అయితే నిత్యం వందల సంఖ్యలో వాహనాలు, వేలాది మంది ఈ దారిలో రాకపోకలు సాగిస్తారు. నిత్యం ఈ రోడ్డు తీవ్రమైన రద్దీతో ఉంటుంది. అయినా అధికారులు నిర్లక్ష్యాన్ని వీడలేదు. అనేక రోజులు గడుస్తున్నా ఎటువంటి చర్యలు తీసుకోలేదు. కాగా ఈ రోడ్డు గుండా వెళ్లే వాహనదారులు, పాదచారులు అనేక సార్లు అధికారుల నిర్లక్ష్యం పై తీవ్రమైన అసహనం వ్యక్తం చేశారు. కాగా ఈ విషయం తొలి అడుగు దృష్టికి కొందరు సామాన్యులు తీసుకొచ్చారు. ప్రజా ఉపయోగకరమైన, ప్రజా ఇబ్బందులను పరిష్కరించాల్సిన అధికారుల బాద్యతను గుర్తు చేస్తూ తొలిఅడుగు కథనాన్ని ప్రచూరించింది. కాగా వెంటనే అధికారులు అప్రమత్తమయ్యారు. సమస్యను తెలుసుకొని సిబ్బందితో అక్కడ ఇబ్బందులు లేకుండా మరమ్మత్తులు చేయాలని ఆదేశాలు జారీ చేయడంతో బుదవారం ఉదయమే పనులు ప్రారంభమయ్యాయి. అక్కడ మరమ్మత్తు పనులు ప్రారంభం కావడం ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం అయ్యేలా కథనం ప్రచురించడం పట్ల అటు అధికారులు..ఇటు సామాన్య ప్రజలు తొలిఅడుగును అభినందించారు. ఏది ఏమైనా ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి ఎప్పటికప్పుడు అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది.



తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

ఆదమరిస్తే...అంతేసంగతి..!

- ప్రధాన రహదారిలో ప్రమాదకరంగా డ్రైనేజీ గుంత
- పట్టించుకోని అధికారులు
- నిత్యం వంద సంఖ్యలో వాహనాల రాకపోకలు

బొల్లారం / తొలిఅడుగు : ఎవరైనా పాదచారులు ఆదమరిస్తే అంతే సంగతి ప్రమాదం సంబవించక తప్పదు. అయినా అధికారులు మాత్రం ఆ విషయం పట్ల ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. బొల్లారం నుంచి బాచుపల్లి వెళ్లే ప్రధాన రహదారిలో డ్రైనేజీ గుంత ప్రమాదకరంగా మారింది. పై కప్పు పగిలిపోవడంతో తెరుచుకొని ఉంటుంది. దీంతో ఎప్పుడూ ఎటువంటి ప్రమాదం సంబవిస్తుంరో అర్థం కాని పరిస్థితి నెలకొంది. అయినప్పటికీ అధికారులు మాత్రం ఆ డ్రైనేజీపై కప్పును ఏర్పాటు చేయడంలో తీవ్రమైన నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని వాహనదారులు, పాదచారులు వాపోతున్నారు. నిత్యం ఈ రహదారి గుండా వందలాది వాహనాలతో పాటు.. వేల మంది రాకపోకలు సాగిస్తారు. అయినప్పటికీ అధికారులు మాత్రం అవేమి పట్టడం లేదు. వాహనాదారులతో పాటు పాదచారులు సైతం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం వేసవి కాలం కావడంతో పెద్దగా ముప్పు లేకపోయినప్పటికీ.. ఎప్పటికైనా ఇది ప్రమాదానికి కారణం అయ్యేది. అయినప్పటికీ అధికారులు ఈ డ్రైనేజీపై పై కప్పు ను ఏర్పాటు చేయడంలో తీవ్రమైన నిర్లక్ష్యం ప్రదర్శించడం పట్ల ప్రజలు, వాహనదారులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడూ రద్దీగా ఉండే ప్రాంతంలో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాల్సిన అధికారులు ఇలా నిర్లక్ష్యం గా వ్యవహరించడం మంచిది కాదని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకొని ఇటువంటి సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి మరమ్మత్తులు చేయాల్సిన అవసరం ఉంది. లేకుంటే భవిష్యత్తులో ఇటువంటి చిన్నపాటి నిర్లక్ష్యం పెద్ద ప్రమాదాలకు కారణం అయ్యే అవకాశం లేకపోలేదు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం కదలాల్సిన అవసరం ఉంది.

07 May 2025
https://epaper.toliadugudaily.com/clip/1450



# జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ ను కలిసిన కాంగ్రెస్ నాయకులు



తొలిఅడుగు, హుజురాబాద్, మే 07 : జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ అయాజ్ ను యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శులు పింగిలి చైతన్య రమేష్, దొడ్డే సంధ్య నవీన్ లు బుదవారం కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించారు. ఇటీవల జమ్మికుంట మున్సిపాలిటీ ఆస్తి పనుల వసూళ్ల విషయంలో తెలంగాణ రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచినందుకు అందుకు కృషి చేసిన జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ అయాజ్ ను యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శులు పింగళి చైతన్య రమేష్, దొడ్డి సంధ్య నవీన్ లు బుధవారం రోజున మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పింగిలి చైతన్య రమేష్ మాట్లాడుతూ ... ఆస్తి పన్నుల వసూళ్ల విషయంలో తెలంగాణ రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచినందుగాను తెలంగాణ కమిషనర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శ్రీదేవి 3 కోట్ల రూపాయల నిధులను జమ్మికుంట మున్సిపాలిటీకి మంజూరు చేసినందుకు జమ్మికుంట ప్రాంతానికి చెందిన యువతీ యువకులు ప్రభుత్వ ఉద్యోగాలకు సన్నద్ధమవుతున్న నేపథ్యంలో నిరుద్యోగులకు జమ్మికుంట గ్రంథాలయంలో సరైన వసతులు లేక కరీంనగర్, హన్మకొండ, వరంగల్ హైదరాబాద్ వెళ్లి చదువుకోవాల్సి వస్తుందన్నారు. దీనివల్ల నిరుద్యోగుల తల్లిదండ్రులపై ఆర్థిక భారం పడడమే కాకుండా చదివించే స్థోమత లేక నిరుద్యోగులుగా మిగిలిపోతున్నామనే మానసిక ఇబ్బంది నుండి తల్లిదండ్రులకు ఆర్థిక భారాన్ని కలిగిస్తున్నామని ఆవేదనను దృష్టిలో ఉంచుకొని కుంగిపోతున్నారన్నారు. కావున నిరుద్యోగులను ఉద్యోగులుగా మార్చగల జమ్మికుంట గ్రంథాలయంలో 15 లక్షల విలువ గల పుస్తకాలు తో పాటు తాగునీటి వసతి కుర్చీలు, బాత్ రూంలు సమకూర్చాని అలాగే జమ్మికుంట పట్టణ జనాభా పెరుగుదల దృష్ట్యా మంచినీటి ఎద్దడి ఒక లక్ష యాభై వేల లీటర్ల సౌకర్యం గల మంచినీళ్ల ట్యాంకును ఏర్పాటు చేయగలరని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రెటరీ మహమ్మద్ సజ్జత్ అలీ, అసెంబ్లీ ఉపాధ్యక్షురాలు గోస్కుల నాగమణి, ప్రధాన కార్యదర్శి అజయ్, కార్యదర్శులు గొడుగు మానస, రోమాల రాజకుమార్, పాతకాల రమేష్, మండల అధ్యక్షుడు బొడిగె శ్రీకాంత్, ఉపాధ్యక్షులు వినయ్, శ్యామ్, ప్రధాన కార్యదర్శులు శ్రీకాంత్, మహేష్, కార్యదర్శులు రవి, అజయ్, 15వ వార్డు అధ్యక్షులు మైస సురేష్, 22వ వార్డ్ అధ్యక్షులు మలుగూరి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎస్కే విల్లాలో అసలేం జరుగుతుంది..?

- సీఎస్కే మెయిన్ విల్లాల్లో డివైడర్లు కూలగొడుతున్నది ఎవరు..?
- డివైడర్ మధ్యలో ఉన్న చెట్లను తొలగించింది ఎవరు..?
- ఇది రాజకీయమా లేక అవసరమా..?
- ఇది ఎలక్షన్స్ స్టంటా? లేక అనుమానితులపనా..?
- మున్సిపల్ అధికారుల చర్యలేవి..?
- డివైడర్లు కూల కొట్టి చెట్లను తొలగించిన వారికి వాల్టా చట్టం వర్తించదా..?
- ఆందోళనలో సీఎస్కే వాసులు..
- బిజెపి పట్టణ అధ్యక్షుడు హరిభూషణ్ పై ఇంతకుముందు తీసుకున్న చర్యలు ఇప్పుడు వర్తించవా..?
- ఇది నూటికి నూరు శాతం మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యమేనా..?
- టాక్స్ ల వసూలులో ఉన్న శ్రద్ధ అభివృద్ధిలో లేదా..
- బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు హరిభూషణ్ పటేల్..



తొలి అడుగు, షాద్ నగర్, మే 07 : అభివృద్ధి పథంలో సాగుతున్న సీఎస్కే విల్లాస్ కొందరి విచిత్ర ప్రవర్తన కారణంగా దిగజారి పోతుందని, ఎలక్షన్లు ముఖ్యం కాదని, కాలనీ అభివృద్ధి ముఖ్యమని, ఇందులో రాజకీయాలు ముఖ్యం కాదని, అభివృద్ధి జరగాలంటే మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని, ఎవరో ఒక వ్యక్తి వల్ల కాలనీ అభివృద్ధి జరగదని, అందరి సహకారంతోనే కాలనీ అభివృద్ధి జరుగుతుందని, కాలనీ డెవలప్మెంట్ జరగాలంటే ప్రతి ఒక్కరి సహకారాలు అవసరమని బిజెపి పట్టణ అధ్యక్షులు హరి భూషణ్ పటేల్అన్నారు. దినాభివృద్ధి చెందుతున్న షాద్నగర్ పట్టణంలో ఎన్నో కాలనీలు వెలుస్తున్నప్పటికీ అందరికీ ఆమోదయోగ్యంగా సీఎస్కే విల్లాస్ లో చాలామంది తమ సొంత ఇంటి నిర్మాణాలు తీసుకొని జీవనం సాగిస్తున్నారు. అలాంటి సీఎస్కే విల్లాలో నేడు చిత్ర విచిత్రమైన పరిస్థితులు యజమానులు ఎదుర్కొంటున్నారు. సీఎస్కే విల్లా కు సంబంధించి ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలకు జరగడం ఆనవాయితీగా వస్తుంది. కానీ ఈ సంవత్సరం గత అధ్యక్షుని ఎన్నికల ముగియడంతో నూతన ఎన్నికలు రానున్న తరుణంలో సీఎస్కే విల్లాలో ఇంతకుముందు నిర్మించిన రోడ్డు డివైడర్లు, అందులో ఎంతో ఎత్తుకు ఎదిగిన చెట్లను కొందరు వ్యక్తులు పూర్తిగా నరికి వేసి తొలగించడంతో సీఎస్కే విల్లాలోని ఇంటి యజమానులు తీవ్ర ఆందోళనకు గురి అవుతున్నారు. ఈ విషయానికి సంబంధించి బిజెపి పట్టణ అధ్యక్షుడు హరి భూషణ్ పటేల్ డివైడర్లు కూల్చివేసి, చెట్లను తొలగించిన వారిపై వాల్టా చట్టం కింద చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను కోరినప్పటికీ వారు ఇప్పటికీ స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందని, ఒక వర్గం వారికే వారు సపోర్ట్ చేస్తున్నారని తన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ విషయం ఇంతటితో ఆగకపోతే తీవ్ర ఎత్తున ఉద్యమం చేస్తామని కాలనీ వాసులతో పాటు బిజెపి పట్టణ అధ్యక్షుడు హరి భూషణ్ పటేల్ అందరినీ హెచ్చరిస్తున్నాడు. టాక్సు వసూలు చేసే విషయంలో మున్సిపాలిటీ ఎంత శ్రద్ధ ఉందో మిగతా విషయాల్లో కూడా మున్సిపాలిటీ అంతే శ్రద్ధ పాటించాలని, ఈ విషయంపై ఇప్పటికే మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేయగా వారు ఏ రకంగా కూడా స్పందించకుండా విషయాన్ని దాటవేస్తున్నారని, ఇప్పటికైనా తగు చర్యలు తీసుకొని కాలనీ అభివృద్ధి విషయంలో అందరికీ తోడ్పాటు అందించాలని, ఎన్నికలు ముఖ్యం కాదు, కాలనీ అభివృద్ధి కూడా ముఖ్యమని, కాలనీవాసులు తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. సీఎస్కే కాలనీ ఏర్పాటు అయినప్పటినుండి నిర్మించిన రోడ్డు డివైడర్లను, అందులో నాటిన చెట్లను సమూలంగా తొలగించి వేయడం ఎంతవరకు సమంజసమని, దీనిపై ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి, ప్రభుత్వపరంగా చర్యలు తీసుకోవాలని, నిందితులు ఎవరైనా గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయాన్ని ఇలాగే వదిలిపెడితే రేపటినుండి మొత్తం కాలనీలోని డివైడర్లు అన్ని పగలగొట్టే విధంగా, పూర్తిగా చెట్లను నాశనం చేసే విధంగా ప్రయత్నం జరుగుతున్నట్లు తెలుస్తుందని, కాలనీ సంక్షేమం దిశగా అటు ప్రభుత్వం ఇటు మునిసిపల్ అధికారులు స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు డిమాండ్ చేస్తున్నారు. రాజకీయంగా ఏదైనా శత్రుత్వం ఉంటే కాలనీవాసులందరూ కూర్చొని మాట్లాడుకోవాలని, ఎన్నికలు ఉంటే అందరం కలిసి ఒకే మాటపై నడవాలని, కాలానికి సంబంధించిన విషయం కాబట్టి పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు మన కాలనీలో అభివృద్ధి చేసుకోవాలని కక్షపూరితంగా ఇలా డివైడర్లు కూలగొట్టి, చెట్లను నరికి వేయడం ఎంతవరకు సమంజసం అని కాలనీవాసులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇంతకుముందు బిజెపి పట్టణ అధ్యక్షుడు హరి భూషణ్ పటేల్ పై వాల్టా చట్టం కింద కేసులు నమోదు చేయాలని అధికారులకు విన్నవించిన కాలనీవాసులకు ఈ విషయం ఎందుకు కానరావడం లేదని తమ విచారం వ్యక్తం చేశారు. ఈ విషయంపై ప్రభుత్వం గానీ, లేక మున్సిపాలిటీ అధికారులు కానీ తక్షణమే స్పందించి పూర్తి విచారణ చేసి చట్టపరమైన చర్యలు నిందితులను కఠినంగా శిక్షించాలని కాలనీ పెద్దలు మరియు కాలనీవాసులు కోరుతున్నారు. మన మున్సిపాలిటీ అధికారులు స్పందిస్తారో లేదో వేచి చూడాల్సి ఉంది.

# రోడ్డు పనులు వెంటనే చేపట్టాలి.

- కాంట్రాక్టర్ నిర్లక్ష్య ధోరణి వీడనాడాలి..
- సిపిఎం మండల కన్వీనర్ ఈశ్వర్ నాయక్..




తొలి అడుగు, షాద్ నగర్, మే 07 : నిత్యం ప్రమాదాలు గురవుతున్న పట్టించుకోకుండా రోడ్లు రోడ్డుపై కంకర వేసి వదలడం సమంజసం కాదని సిపిఎం మండల కన్వీనర్ ఈశ్వర్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రోడ్డు కమ్మదనం నుండి మధురపూర్ రోడ్డు నిర్మాణం సందర్భంగా రోడ్డు కాంటాక్ట్ తీసుకున్న వ్యక్తి కేవలం రోడ్డు వేసి వదిలేయడం ద్వారా అనేక ప్రమాదాల గురవుతున్నారని అనేకమంది ప్రమాదాల గురి ఆసుపత్రుల పాలవుతున్నారని వారు అన్నారు. రోడ్లు చాలా దారుణంగా ఉన్నాయని, నిర్మాణ పనులు చేపట్టేందుకు పనులు ప్రారంభించి మధ్యలో నిలిపివేయడం అన్యాయమని మండిపడ్డారు.. కొత్త రోడ్లు నిర్మాణ పనుల కోసం బూడిద కంకరాళ్లు వేయడంతో దాని ద్వారా వచ్చే దుమ్మూ ధూళి వల్ల పాదచారులకు, వాహనదారులకు చాలా ఇబ్బందికరంగా ఉందని తెలిపారు. వాహనాల వేగం వల్ల రాళ్లు ఎగురుకుంటూ ప్రయాణికులపై పడే ప్రమాదం గతంలో జరిగిందని, దీనివల్ల అనేక మంది గాయాలపాలైనట్టు తెలిపారు. వాహనాల రాకపోకల వల్ల దుమ్మూ, ధూళి పెరగడంతో ఎదురుగావచ్చే వాహనాలు కనిపించే పరిస్థితి లేదని, దానివల్ల ప్రమాదాలు జరిగే పరిస్థితి ఉందని వివరించారు. కావున వెంటనే ఆర్ అండ్ బి అధికారులు, స్థానిక ఎమ్మెల్యే దృష్టి సారించి రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.

# భారత్ దెబ్బ పాకిస్తాన్ అబ్బా..

- దెబ్బకి దెబ్బ తీసిన నా భారత సైనికులకు నా సెల్యూట్
- బీజేపీ షాద్ నగర్ అసెంబ్లీ ఇంచార్జ్ అందే బాబయ్య



తొలి అడుగు, షాద్ నగర్, మే 07 : రాత్రి భారత ఆర్మీ అమలు చేసిన ఆపరేషన్ సింధూర్ ద్వారా పాకిస్తాన్లో ఉన్న 9 ఉగ్ర శిబిరాలను ధ్వంసం చేయడం భారత ప్రజలందరికీ గర్వకారణం అయింది. దేశాన్ని కాపాడేందుకు ప్రాణాలను పణంగా పెట్టి పోరాడుతున్న మన భారత ఆర్మీ జవాన్లకు బీజేపీ షాద్నగర్ అసెంబ్లి ఇంచార్జ్ అందే బాబయ్య హృదయ పూర్వక అభినందనలు ఘన సెల్యూట్ తెలియజేశారు. మన దేశ ఆర్మీ తలుచుకుంటే చాలు%ా% పాకిస్తాన్ను చీమల మాదిరిగా నలిపేయగలదని

ఈ ఆపరేషన్ దేశ శత్రువులకు స్పష్టమైన సందేశం ఇచ్చిందన్నారు. భారతం మౌనంగా ఉంది అంటే బలహీనత కాదు సహనం ఆ సీమ దాటి వచ్చిన ప్రతిసారీ దెబ్బకి దెబ్బ తగలటం ఖాయం. పహల్గాం లాంటి ఘటనలు మళ్లీ తలెత్తే పరిస్థితి వస్తే, ఈసారి భారత్ ఊరుకోదన్నారు. మోదీ లాంటి ధీర నాయకుడు ఉన్న దేశాన్ని పరీక్షించే ధైర్యం ఎవరికీ ఉండకూడదు. పాకిస్తాన్లో ఉన్న ఉగ్రవాద శిబిరాలకు ఇదే గట్టి హెచ్చరిక భారత్ కన్నెత్తి చూసిన ప్రతి శత్రువు మట్టిలో కలవాల్సిందేనన్నారు. ప్రపంచ దేశాలన్నీ భారత్ వైపు నిలుస్తున్న ఈ తరుణంలో మన దేశ భద్రత సమగ్రతపై ఎవరు యత్నించినా వారి ఆఖరి గాలి భారత్ నుంచే ఊదిపోవడం ఖాయమన్నారు.

# మన మదనన్న" మళ్లీ వస్తాడా? వైరా ప్రజల్లో మార్మోగుతున్న రాజకీయ సమీకరణ

తొలిఅడుగు, మే 07 : కారేపల్లి రాజకీయాల్లో ఓడిపోయిన వారంతా మరిచిపోతారు. కానీ కొందరు మాత్రమే ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారు. అలాంటి అరుదైన నాయకుడే బానోత్ మదన్ లాల్ నాయక్, ప్రజల్లో ప్రీతిపాత్రుడైన "మన మదనన్న". అధికారంలో ఉన్నా లేకున్నా ఒక్క రోజైనా ప్రజలకు దూరంగా ఉండలేని నిండు నాయకత్వపు నిదర్శనం మదన్ లాల్. రెండు వరుస ఎన్నికల్లో ఓటమి చవిచూసినా, ప్రజల మధ్య గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న మదనన్న, ఇప్పుడు వైరా నియోజకవర్గ వ్యాప్తంగా మళ్లీ ప్రజాస్వామ్యపు చర్చలకు కేంద్రంగా మారారు. శుభకార్యాలా? బాధాకర సంఘటనలా? ఏ విషయంలోనైనా ముందుగా చేరే నేతగా మదన్ లాల్ పేరు ముందుంటుంది. నియోజకవర్గంలోని ప్రతి పల్లెకు, ప్రతి కుటుంబానికి సుపరిచితుడైన ఈ నాయకుడు, పదవిలో లేనప్పుడు ప్రజలతో ఎక్కువ కాలం గడుపుతున్నాడు అన్న అభిప్రాయమే ఇప్పుడు బలపడుతోంది.

"అనవసరంగా ఓడించేశాం", "ఆయన లేనందుకే అభివృద్ధి నిలిచిపోయింది", "మదన్ అన్న మళ్లీ రావాల్సిందే"... ఇవే ఇప్పుడు వైరా ప్రాంతంలో సామాన్యుల నోటి మాటలు. రాజకీయ విశ్లేషకులూ ఇదే అభిప్రాయాన్ని పంచుకుంటున్నారు. గత ఎన్నికల్లో బి ఆర్ ఎస్ తరపున పోటీ చేసిన మదన్ లాల్, పార్టీకి అనుకూలత తక్కువగా ఉన్నా అరవై వేలకు పైగా ఓట్లు రాబట్టడం నేతపై ప్రజల నమ్మకానికి నిదర్శనం. ప్రజల ఆశీర్వాదం కోసం పదవి ఆశించని నేత మదన్ లాల్. "ఓటమి వచ్చినా... గెలిచినా... నేనెప్పుడూ ప్రజల మధ్యలోనే ఉంటా. ప్రజల నిర్ణయమే నా శిరోధార్యం" అని ఆయన స్పష్టం చేసిన మాటలు వైరల్ అవుతున్నాయి. రాజకీయాలు అనేవి కేవలం పీఠాలు కాదని, ప్రజల సమస్యలు విని పరిష్కరించడమే నిజమైన నాయకత్వమని నిరూపించిన నాయకుడిగా మదన్ లాల్ పేరు గౌరవంగా వినిపిస్తోంది. ప్రజలు ఇప్పుడు మరోసారి అతనికి అవకాశం ఇవ్వాలని మనసులో మాట పలుకుతున్నారు. వైరా నియోజకవర్గంలో "మదనన్న రాక తప్పదు", "ఈసారి తప్పకుండా గెలిపిద్దాం" అన్న ఉత్సాహం గట్టిగా వినిపిస్తోంది. రాజకీయ రంగంలో తిరిగి ప్రకంపనలు సృష్టించేందుకు మదన్ లాల్ సిద్ధంగా ఉన్నారా? లేదా ప్రజల ప్రేమే ఆయనను మళ్లీ రాజకీయ యుద్ధ రంగానికి తోడ్పడతుందా? అన్నదే ఆసక్తికరమైన చర్చగా మారింది. వైరాలో వచ్చే ఎన్నికలు మదనన్న చుట్టూ తిరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి!

## ఆపరేషన్ సింధూర్ సాహసోపేతమైన నిర్ణయం

–తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి



తొలిఅడుగు, గజ్వేల్, మే 07 : ఆపరేషన్ సింధూర్ సాహసోపేతమైన నిర్ణయమని భారత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం స్వాగతిస్తున్నామని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి అన్నారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఇందిరాపార్క్ చౌరస్తా వద్ద బుధవారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాతా జయంతి సందర్భంగా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాతా జయంతి వేడుకలు నిర్వహించి పులిహోర, అరటి పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆపరేషన్ సింధూర్ పేరుతో భారత ఆర్మీ పాకిస్తాన్ ఉగ్రవాదులను హతమార్చడం అభినందనీయమని వర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ రాజమౌళి, మాజీ ఉపసర్పంచ్ నంగునూరి సత్యనారాయణ, సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్ మాట్లాడుతూ ... అందరికీ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పాకిస్తాన్ ఉగ్రవాదులు ఇటీవల పహల్గాం వద్ద అమాయకులను పొట్టన పెట్టుకున్నందుకు నిరసనగా పాక్ ఉగ్రవాదుల స్థావరాలపై భారతదేశం ఆపరేషన్ సింధూర్ పేరిట దాడి చేయడం గర్వించదగ్గ విషయమని, భారత్ ఆర్మీని ప్రశంసిస్తూ త్రివిధ దళాలకు అభినందనలు తెలిపారు.

## బాదిత కుటుంబానికి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే

తొలిఅడుగు, మణుగూరు, మే 07 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం గొట్టెల గ్రామంలో పినపాక మండలం గోపాలరావుపేట గ్రామానికి చెందిన అనిపెద్ది జంపయ్య శ్రీమతి అనిపెద్ది లలిత 2017లో పొలంలో నాట్లు వేస్తున్న సమయంలో పిడుగు పడి మృతిచెందినారు అప్పుడు స్థానిక ఎమ్మెల్యేగా పాయం వెంకటేశ్వర్లు ఉన్న తరుణంలో లలిత పార్థివ దేహానికి దగ్గరుండి పంచనామా చేపించి వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం ద్వారా ఆర్థిక సాయం అందించాలని గవర్నమెంట్ కీ అపిల్ చేయడం జరిగినది ఈరోజు వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం నుంచి ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సాయం చెక్కు మళ్లీ స్థానిక ఎమ్మెల్యేగా శ్రీ పాయం వెంకటేశ్వర్లు ఉన్న తరుణంలో రావడంతో ఎమ్మెల్యే చేతుల మీద చెక్ తీసుకోవడంతో లలిత గారి కుటుంబ సభ్యులు పినపాక నియోజకవర్గ శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లుకి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ యొక్క కార్యక్రమంలో పినపాక ఎమ్మార్వో అద్దంకి నరేష్, ఎంపీడీవో



సునీల్ కుమార్, ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంకుడు గుంతతోనే నీటి సంరక్షణ

– ఎంపీడీఓ తేళ్ళూరి శ్రీనివాసరావు



తొలిఅడుగు, మణుగూరు, మే 07 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం, వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాలు పెంపొందించేందుకు ఇంకుడు గుంతలు ఎంతగానో దోహదపడతాయని ఎంపీడీఓ తేళ్ళూరి శ్రీనివాసరావు అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల అభివృద్ధి కార్యాలయ ప్రాంగణంలో బుధవారం ఎంపీడీఓ శ్రీనివాసరావు గడ్డపార చేతపట్టి తన సిబ్బందితో కలిసి నీరు నిల్వలు ఉండే ప్రాంతంలో మూడు అడుగుల మేర ఇంకుడు గుంత తవ్వేందుకు కంకణం కట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణంలో ఇంకుడు గుంతలు నిర్మాణం చేయాలని ప్రభుత్వం సంకల్పించిదన్నారు. ప్రధానంగా పల్లపు ప్రాంతం, బోరు బావి, చేతి పంపుల సమీపంలో ఇంకుడు గుంతల నిర్మాణం చేస్తే నీరు భూమిలోకి ఇంకి వేసవికాలంలో కూడా నీటి కొరత లేకుండా ఉంటుందని తెలిపారు. ఈ ఇంకుడు గుంతలు నేల స్వభావాన్ని బట్టి, పరిసరాలను బట్టి, నీటి లభ్యతను బట్టీ గుంతల పరిమాణాన్ని నిర్ణయించుకోవాలని తెలియజేశారు.

## ఎల్లమ్మ సిద్ధోగం ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు

తొలిఅడుగు, చిన్నకోడూరు, మే 07 : చిన్నకోడూర్ మాచాపూర్, రామంచ గ్రామాలలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం ఉత్స వాల్లో పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ఎల్లమ్మ తల్లి ఆశీర్వాదం ఎల్లవేళలా ఉండాలి.అమ్మవారి దయతో వచ్చే సంవత్సరం కూడా మంచిగా కాలం కావాలి ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి దయతో మన దేశ సైనికులు పాకిస్థాన్ తో వీరోచితంగా పోరాడి మన దేశానికి విజయంచేకూరాలనిఆకాంక్షిస్తున్న.ఒకప్పుడు మన మాచాపూర్ గ్రామం చెరువు నిండాలంటే కప్పతల్లి ఆట ఆడేవాళ్ళు కానీ ఇవ్వాళా కాళేశ్వరం కట్టి .రంగనాయక సాగర్ కట్టిన తర్వాత ఏడాదికి రెండు పంటలు పండించుకుంటున్నాం.మహిళలకు 2500 పత్తాలేదు, రైతు బంధు, కెసిఆర్ కిట్టు, బతుకమ్మ చీరలు బందయిపోయాయి. కల్యాణలక్ష్మికి తులం బంగారం ఇస్తా అన్నారు కానీ పిల్లలు పుట్టిన చెక్ రావడం లేదు.ఐదేళ్లు ఈ ప్రభుత్వం పాలన చెయ్యాలె అప్పుడే ప్రజలకు పాలేందో, నీళ్ళెందో అర్థం అవుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# రాణే పరిశ్రమలో విజయం కార్మిక విజయం

- వరుస గా 4వ సారి ఘన విజయం
- కార్మిక సమక్షమం సీఐటీయూ తోనే సాధ్యం
- సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు, యూనియన్ అధ్యక్షులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు జె మల్లీకార్జున్

తొలిఅడుగు, గజ్వేల్, మే 07 : గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని రానే బ్రేక్ లైనింగ్ పరిశ్రమ కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికల్లో బిఎంఎస్ పై 34 సిఐటియు ఓట్లతో విజయం సాధించిందని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు యూనియన్ గౌరవాధ్యక్షులు చుక్కా రాములు గారు, యూనియన్ అధ్యక్షులు సిఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్ గారు అన్నారు పరిశ్రమలో 155 ఓట్లు ఉండగా సిఐటియు94ఓట్లు పడగా బి ఎం ఎస్ కు60.ఓట్లు పడ్డాయి. ఒకరు ఓటు వేయలేదు సిఐటియు34 ఓట్ల మెజారిటీతోవిజయం సాధించడం జరిగిందని తెలపడం జరిగింది.బిఎంఎస్ కార్మిక సంఘం నుండి జాతీయ ఉపధ్యక్షులు మల్లేశం పోటీ చేయగా సిఐటియు నుండి యూనియన్ గౌరవ అధ్యక్షులుగా చుక్కా రాములు, అధ్యక్షులు మల్లికార్జున్ గారు ఉన్నారు ఈ సందర్భంగా సిఐటియూ రాష్ట్ర అధ్యక్షులు యూనియన్ గౌరవ అధ్యక్షులు చుక్కా రాములు గారు, యూనియన్ అధ్యక్షులు సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జె మల్లికార్జున గారు మాట్లాడుతూ ఇది కార్మికుల విజయమని కార్మికుల సిఐటియు నమ్ముకొని నాలుగోసారి గెలిపించినందుకు ధన్యవాదములు తెలిపారు. కార్మికుల హామీ ఇచ్చినట్లుగా మెరుగైన వేతన ఒప్పందం తో పాటు, మరిన్ని మంచి సంక్షేమ పథకాలు, పరిశ్రమలో కార్మికుల రిటైర్మెంట్ 60 సంవత్సరాలకు పెంచుతామని తెలిపారు. బి ఎం ఎస్ కల్లబొల్లి మాటలు చెబుతూ తప్పుడు ప్రచారాలు చేసిన కార్మికుల నమ్మలేదని అన్నారు సిఐటియూ ద్వారానే కార్మికులకు భవిష్యత్తు ఉంటుందని కార్మికులు మరోసారి రుజువు చేశారని అన్నారు. ఇదే స్ఫూర్తితో మే 20 సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.గెలిచిన అనంతరం కార్మికులందరూ నాయకులకు పూలమాలవే సత్కరించి టపాకాయలు కాల్చి, సీట్లు పంచుకొని సంతోషం వ్యక్తం చేయడం జరిగింది. అనంతరం రాణి బ్రేక్ లైనింగ్ పరిశ్రమ నుండి గజ్వేల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేయడం జరిగింది. భారత రాజ్యాంగం కోసం, ప్రజాస్వామిక హక్కుల కోసం పోరాటం చేయాలని సామాజిక న్యాయానికి సిఐటియూ కట్టుబడి ఉందని తెలిపారు. సిఐటియు జిల్లా



అధ్యక్ష కార్యదర్శులు సందబోయిన ఎల్లయ్య, కామని గోపాలస్వామి యూనియన్ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, ఉప ప్రధాన కార్యదర్శి బండ్ల స్వామి వర్కింగ్ ప్రెసిడెంట్ బిక్షపతి, చంద్రశేఖర్ రెడ్డి నర్సింలు సాజిద్ వెంకట్రావు శ్రీనివాస్ రంగారెడ్డి రాజగోపాల్ ఏ స్వామి మరాటి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

అనారోగ్యాన్ని'కొని' తెచ్చుకోవద్దు!

మండు వేసవికాలం. రంగురంగుల మామిడి పండ్లతో మార్కెట్లు కళకళలాడు తుంటాయి. "పళ్లల్లో రారాజు" అని ముద్దుగా పిలుచుకునే ఈపండు కోసం అందరూ ఎదురుచూస్తుంటారు. అయితే, ఈమధ్యకాలంలో "అంతా మాయాబజార్" అన్న చందంగా, సహజ సిద్ధంగా కాకుండా కృత్రిమ పద్ధతుల్లో మామిడి పండ్లను త్వరగా పండించేస్తున్నారు. ఇలాంటి "పైపూతలు" పూసిన పండ్ల వల్ల ప్రజల ఆరోగ్యం ఆగమవుతున్నదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మార్కెట్‌కు వచ్చిన మామిడి పండ్లు మంచివా? లేదంటే కృత్రిమంగా పండించినవా? వాటిని ఎలా గుర్తించాలన్న విషయంలో ప్రజలకు సరైన అవగాహన లేదు. దీంతో అనారోగ్యాన్ని 'కొని'తెచ్చుకుంటున్నారు. తెలుగు రాష్ట్రాల్లో బంగనపల్లి, నీలం, రసం, తోతాపురి, బేనిషన్ వంటి రకాలకు మంచి పేరుంది. కానీ, నాసిరకం పండ్లను గుర్తించక అనారోగ్యం బారినపడుతున్నారు. మామిడి కాయలను "నిమిషాల్లో నిప్పులు కక్కేలా" పండించడానికి వ్యాపారులు ఎక్కువగా వాడుతున్న రసాయనం కార్బైడ్, దీనినే కాల్షియం కార్బైడ్ అని కూడా అంటారు. ఇది చూడటానికి పైకి మెత్తగా లోపల వెన్నపూస అన్నట్లు తెల్లగా లేదా బూడిద రంగులో ఉంటుంది. ఈ కార్బైడ్‌ను మామిడి కాయల మధ్యలో పెట్టి నీళ్లు చల్లితే చాలు, అగ్ని రాజుకున్నట్లు ఎసిటిలీన్ అనే వాయువు విడుదలవుతుంది. ఇది సహజంగా పండ్లు పండడానికి కారణమయ్యే ఇథిలీన్ వాయువును పోలి ఉన్నప్పటికీ, అసలు సిసలైంది కాదు, అనేక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. కొంతమంది వ్యాపారులు తక్కువ ఖర్చు ఎక్కువ లాభం అనే సూత్రంతో నిషేధిత రసాయనమైన ఇథిఫోన్‌ను కూడా అధిక మోతాదులో వాడుతున్నారు. ఈ రసాయనాన్ని మామిడి పండ్లు ముగ్గేందుకు ప్రత్యక్షంగా ఉపయోగించ డానికి అనుమతి లేదు. ఇది కూడా ఇథిలీన్‌ను విడుదల చేస్తుంది, కానీ దీని అధిక వినియోగం పండ్ల నాణ్యతనుమట్టి కొట్టేలా చేస్తుంది, ఆరోగ్యానికి 'చేటు చేస్తుంది. ఇథిఫోన్‌ను పొడి రూపంలో చిన్న సాచెట్‌లలో ప్యాక్ చేసి పండ్లతో నేరుగా సంబంధం లేకుండా ఉపయోగించవచ్చు. ఈ సాచెట్‌లు ఇథిలీన్ గ్యాస్‌ను విడుదల చేస్తాయి. తద్వారా పండ్లు పండుతాయి. అయితే, ఇథిఫోన్‌ను నేరుగా పండ్లపై చల్లడం లేదా అధిక మోతాదులో ఉపయోగించడం ఆహార భద్రత ప్రమాణాల సంస్థ (ఎఫ్ఎస్-ఎస్ఎఐ) నిబంధనలకు విరుద్ధం. ఎఫ్ఎస్ఎస్ఎఐ చట్టాల ప్రకారం కాకుండా విరుద్ధంగా వీటిని వాడితే "మూల్యం చెల్లించక తప్పదు". ఈ విషయంలో కోర్టులు కూడా కాల్షియం కార్బైడ్ వాడకాన్ని తీవ్రంగా పరిగణించాయి. ఢిల్లీ హైకోర్టు దీన్ని విషం ఇవ్వడం తో సమానమని "తీర్పు చెప్పింది". ఇతర రాష్ట్రాల కోర్టులు కూడా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించాయి.

కార్బైడ్, ఇథిఫోన్ వంటివాటితో పండించిన మామిడి పండ్లను తింటే ఆరోగ్యం గుల్లనే అవుతుంది. కార్బైడ్‌లో ఆర్సెనిక్, ఫాస్పరస్ వంటి విషపు కుంపట్లు ఉంటాయి. వీటి ప్రభావంతో తలనొప్పి, కళ్లు తిరగడం, వికారం, వాంతులు, కడుపు నొప్పి, అతిసారం వంటి సమ స్యలు చుట్టుముడతాయి. దీర్ఘకాలికంగా ఇది నాడీ వ్యవస్థను కుప్పకూల్చే ప్రమాదం ఉంది. గర్భిణులు, పిల్లలపై దీని ప్రభావం ఉంటుంది. ఇంకా చర్మంపై దద్దుర్లు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, కడుపులో మంట వంటి ఇబ్బందులు కూడా ఉంటాయి. ఇది కాలేయం, మూత్రపిండాలపై ప్రభావం చూపుతుంది.దీన్ని గుర్తించేదెలా?అన్న సందేహం ఎవరికైనా వస్తుంది. సహజంగా పండిన పండ్లు ఒకే రంగులా ఉండదు, అక్కడక్కడ కొద్దిగా ఆకుపచ్చగా ఉంటాయి. కృత్రిమంగా పండించినవి మాత్రం మెరుగు పెట్టినట్టు ఒకే రంగులో మెరిసిపోతుం టాయి. సహజ పండ్లకు నోరూరించే తీయటి వాసన ఉంటుంది, కానీ వీటికి అంత వాసన ఉండదు, లేదా రసాయనాల ముక్కు చీదుకునే వాసన వస్తుంది. సహజ పండ్లు మెత్తగా ఉంటే, కృతిమపండ్లు పైకి మెత్తగా ఉన్నా లోపల రాయిలా గట్టిగా ఉంటాయి. కొన్నిసార్లు వాటిపై నల్లటి మచ్చలు కూడా కనిపిస్తాయి.రుచిలో కూడా తేడా ఉంటుంది, సహజ పండ్లు పూర్తిగా తియ్యగా ఉంటే, వీటికి రుచి అంతగా ఉండదు లేదా పుల్లగా అనిపించవచ్చు. ఒకవేళ మీరు పొర పాటున ఇలాంటి పండ్లను కొంటే, వాటిపై ఉండే రసాయనాలను కొంత వరకు తగ్గించడానికి నీటితో బాగా కడగడం, ఉప్పు నీటిలో, వెనిగర్ లేదా బేకింగ్ సోడా ద్రావణంలో నానబెట్టడం వల్ల ఉపరి తలంపై ఉండే రసాయనాలు కొంత వరకు పనిచేస్తా యి. కానీ పూర్తిగా తొలగించలేమన్నది గుర్తుంచు కోవాలి. అధికారులు కూడా కృత్రిమపండ్లు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. మార్కెట్లలో విరివిగా నాణ్యత పరీక్షలు చేయాలి.ప్రజలకు కూడా సరైన అవగాహన కల్పించాలి. ఇది ప్రభుత్వాల బాధ్యతగా భావించాలి.

# టేకులపల్లి మండలంలో మరో భారీ స్థాయి ఎల్టీఆర్ కేసు

- గిరిజనేతరులతో రాజీ కోసం రంగంలోకి దిగిన గిరిజన ప్రజా ప్రతినిధులు?
- అగ్రవర్ణ భూస్వాముల చేతిలో వందల ఎకరాల రెవెన్యూ భూములు
- 90 ఎకరాలకు ఎల్టీఆర్ కేసు, పూర్వాపరాలపై ప్రెస్ నోట్ విడుదల చేసిన ఆదివాసులు






తొలిఅడుగు, భద్రాద్రి కొత్తగూడెం, మే 07 : టేకులపల్లి మండలంలోని కొప్పురాయి రెవెన్యూ గ్రామం ఒక మారుమూల ఏజెన్సీ ప్రాంతం. దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని అనేక ఏజెన్సీ గ్రామాలలాగే కొప్పురాయి ప్రాంతం కూడా నేతల దయా దాక్షిణ్యాల కోసం ఎదురు చూస్తున్నది. ఎన్నికలప్పుడు తప్ప అధికారులు, నాయకులు దృష్టి పెట్టని ఆదివాసి ప్రాంతాల్లో ఒకటి. ఈ ప్రాంతంలోకి ఎనబయ్యో దశకంలో ఆంధ్రకు చెందిన గుంటూరు ప్రాంతం నుండి అగ్ర వర్ణానికి చెందిన వారు వలస వచ్చారు. అమాయక ఆదివాసీల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని వందల ఎకరాల రెవెన్యూ భూములను వారి కబంధ హస్తాల్లోకి తీసుకున్నారు. అడిగేవారు లేకపోవడంతో మరో అగ్ర వర్ణానికి చెందిన కుటుంబాలను కూడా కొప్పురాయి ఏజెన్సీ ప్రాంతానికి ఆహ్వానించి ఇప్పటి వరకూ సుమారు నాలుగు వందల ఎకరాల వ్యవసాయ భూములను గిరిజన చట్టాలను ఉల్లంఘించి తమ స్వాధీనంలోకి తెచ్చుకున్నారు. తరతరాలుగా ఈ ప్రాంతంలోనే పుట్టి పెరిగిన ఆదివాసీలకు పట్టుమని ఐదెకరాలకు కూడా పట్టాలు లేకుండా జీవిస్తుండగా ఎనభయ్యో దశకంలో వలస వచ్చిన రెండు అగ్ర వర్ణ కుటుంబాలకు వారితో పాటు వచ్చిన వారి బంధువర్గాలకు ఒక్కొక్కళ్ళకు ఇరవై ఎకరాలకు పట్టాలు కలిగి ఉండడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. రెవెన్యూ అధికారుల సహాయంతో ఆదివాసీ చట్టాలకు తూట్లు పొడిచి పట్టాలు పొందడమే కాకుండా అక్కడే పుట్టిపెరిగిన గిరిజనులు అడవికి వెళ్లే దారులను సైతం మూసి ఆదివాసీలపై దౌర్జన్యానికి దిగుతున్నారు. మామిడి, జామాయిల్ సాగు చేస్తూ కోట్ల రూపాయలు గడిస్తున్నారు. వారి స్వాధీనంలో ఉన్న భూములలో నుండి ఆదివాసీలు నడవడానికి కూడా అనుమతించని అరాచక భూస్వామ్య వ్యవస్థ కొప్పురాయి రెవెన్యూ ప్రాంతంలో వెళ్ళూనుకుంది. గిరిజనులకు చెందవలసిన వందల ఎకరాలను ఆక్రమించుకుంటూ వారిపైనే దౌర్జన్యాలకు దిగుతున్న అగ్ర వర్ణ గిరిజనేతరులపై ఆదివాసులు కన్నెర్ర చేశారు. కొత్తగూడెం ఆర్డీఓ కార్యాలయంలో ఎల్టీఆర్ కేసు నమోదు చేయాలని పదకొండు కుటుంబాలపై ఫిర్యాదు చేయడంతో అందరికీ నోటీసులు వచ్చాయి. దీంతో బెంబేలెత్తిన గిరిజనేతరులు రాజీ ప్రయత్నాలు ప్రారంభించారు. ఈ అన్యాయపు రాజీ ప్రయత్నంలో గిరిజన ప్రజా ప్రతినిధులు, ఆదివాసి కుల పెద్దలే ప్రముఖ పాత్ర పోషిస్తున్నట్లు సమాచారం.

ఆదివాసిలిచ్చిన "ప్రెస్ నోట్" యథాతథంగా..
గౌరవనీయులైన పాత్రికేయులకు తెలియజేయునది

మేము అనగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం కొప్పురాయి రెవెన్యూ గ్రామ పరిధిలోని మోదుగుల గూడెం గ్రామానికి చెందిన ఆదివాసీలము.

వ్యవసాయమే ఆధారంగా జీవిస్తున్న గిరిజనులము. ఎనభైయ్యో దశకంలో గుంటూరు ప్రాంతం నుండి మా గ్రామాలకు వలస వచ్చిన అగ్ర కుల సామాజిక వర్గానికి చెందిన గిరిజనేతరులు క్రమంగా విస్తరించి మా ప్రాంతంలోని వ్యవసాయ భూములను తమ స్వాధీనంలోకి తీసుకోవడం ప్రారంభించారు. అప్పనంగా భూములు కాజేసి అవకాశం ఉండడంతో మరొక అగ్ర కుల సామాజిక వర్గానికి చెందిన వారిని కూడా మా ప్రాంతానికి వలసలుగా రప్పించి వందల ఎకరాల వ్యవసాయ భూములను అన్యాయంగా, అక్రమంగా కాజేసి మాకు తీరని అన్యాయం చేస్తున్నారు. బొప్పన వెంకటేశ్వర రావు అతని కుటుంబ సభ్యులు బంధువర్గంతో పాటు ఎల్ల సోమిరెడ్డి కుటుంబం కొప్పురాయి రెవెన్యూ గ్రామంలో వందల ఎకరాల భూములను గిరిజన చట్టాలను ఉల్లంఘించి, అతిక్రమించి గిరిజనులకు చెందవలసిన భూములను వారి పేర్లకు బదిలీ చేయించుకుని మామిడి తోటలు, జామాయిల్ సాగులను చేస్తూ కోట్ల రూపాయలు గడిస్తున్నారు. మా ప్రాంతంలోని గిరిజనులపై ఆర్థిక దోపిడీకి పాల్పడటమే కాకుండా గిరిజనులపై తమ ఆధిపత్యాన్ని కొనసాగిస్తూ అడుగడుగునా మమ్మల్ని అవమానిస్తున్నారు. చివరకు మా పశువులు మేపుకునే అవకాశం కూడా లేకుండా ప్రభుత్వ బంజరు భూములను కూడా ఆక్రమించారు. ముర్రేడు వాగు పై పూర్తిస్థాయిలో తమ ఆధిపత్యాన్ని కొనసాగిస్తూ అడవికి వెళ్లడానికి గల దారులను, అటువైపు ఉన్న మా భూములకు వెళ్ళడానికి గల దారులను కూడా దౌర్జన్యంగా ఆక్రమించి మమ్మల్ని నిస్సహాయులను చేస్తున్నారు. వీరి అక్రమాలను, దౌర్జన్యాలను ప్రశ్నించిన గిరిజనులను చిన్నా పెద్దా అనే తేడా లేకుండా నోటికి వచ్చినట్లు కులం పేరుతో తిట్టడంతో పాటు వాగు దాటి వెళ్లడానికి ప్రయత్నించిన వారిపై దాడులకు దిగడానికి కూడా వెనుకాడడం లేదు. వీరి అరాచకాలను తట్టుకోలేక మేము వీరిపై కొత్తగూడెం ఆర్డీఓ కార్యాలయానికి ఎల్టీఆర్ కేసులు నమోదు కొరకు ఫిర్యాదు చేసినాము. ఎల్టీఆర్ కేసులు నమోదై నోటీసులు వచ్చిన నాటినుండి గత పాతిక సంవత్సరాలుగా మా గ్రామం వైపు కన్నెత్తి చూడని సదరు జనేతరులు మా ఇండ్లకు వచ్చి కేసు వాపసు తీసుకోవాలని మమ్మల్ని మమ్మల్ని ప్రలోభ పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారు. కేటీపీస్ ఉద్యోగి అయిన ఎల్ల మల్లారెడ్డి మాకు ఫోన్ చేసి... తెలంగాణ ముఖ్యమంత్రి సైతం మా సామాజిక వర్గానికి చెందినవాడే ... మీరు మమ్మల్ని ఏమి చేయలేరు అంటూ... మర్యాదగా కేసు వాపసు తీసుకోవాలని బెదిరిస్తున్నాడు. మేము ఒప్పుకోక పోవడంతో స్థానిక ఎమ్మెల్యే పిలుస్తున్నాడనీ గిరిజనేతరుల మోచేతి నీళ్లు తాగే కొందరిని మా ఇండ్లకు పంపించి బెదిరింపులకు గురి చేస్తున్నారు. మేము ప్రభుత్వం మా కొరకు మా రక్షణ కొరకు రూపొందించిన చట్టాలకు అనుగుణంగా ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తున్నామని ఇందుమూలంగా పత్రికాముకంగా అందరికి తెలుపుతున్నాము. గిరిజనేతరుల అక్రమాలపై చట్ట పరమైన పోరాటం చేస్తున్న మాకు గిరిజన సంఘాలు, అధికారులు, పాత్రికేయులు సహకరించాలని కోరుతున్నాము. చట్టపరమైన ఈ పోరాటం కేవలం భూ పోరాటం మాత్రమే కాదని గిరిజనుల ఆత్మ గౌరవానికి సంబంధించిన పోరాటం అని ఈ పోరాటంలో అందరూ మాకు సహకరించి న్యాయపరమైన సహాయ సహకారం సలహాలు అందించాలని పత్రికాముఖంగా కోరుకుంటున్నాము.

రాజీ పడాలని ఒత్తిడి చేస్తున్నారు: ఎల్టీఆర్ ఫిర్యాదు దారులు

ఈ కేసును వాపస్ తీసుకోకపోతే గ్రామంలో కొంతమంది అధికార పార్టీకి చెందిన మా గిరిజనులను మా పైకి ఉసుకొలిపి మమ్మలను గ్రామ బహిష్కరణ చేస్తామని అంటున్నారని కన్నీరు మున్నీరు అయ్యారు. భారత రాజ్యాంగంలో గిరిజనలకు కల్పించిన హక్కులు, చట్టాలను రక్షించాల్సిన అధికార పార్టీ నాయకులే ఈ గిరిజన చట్టాలను తుంగలో తొక్కుతూ ఎల్టీఆర్ కేసు పెట్టిన గిరిజనులను భయపెడుతూ వందలాది ఎకరాలు ఆక్రమించుకున్న గిరిజనేతరులకు గిరిజననాయకులే వత్తాసు పలకటం తగదన్నారు. ఇది జాతి ద్రోహం అని, తల్లీ పాలు తాగి రొమ్ము గుద్దడం అంటే ఇదే అన్నారు. గిరిజన చట్టాలపై పోరాటం చేస్తున్న మాకు వీరి వల్ల ప్రాణహాని ఉందని తెలిసి కూడా పోరాడుతున్నామని ఇది కేవలం భూపోరాటమే కాదని గిరిజనుల ఆత్మగౌరవానికి సంబంధించిన పోరాటమని ఇందులో తమ ప్రాణాలు సైతం పణంగా పెట్టడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. గిరిజన సంఘాలు, మేధావులు మీడియా గిరిజనులకు అండగా ఉండాలని కోరారు.

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# గజ్వేల్ అభివృద్ధికి పెద్దపీట

- సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన
- మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి



తొలిఅడుగు, గజ్వేల్, మే 07 : గజ్వేల్ మున్సిపల్ అభివృద్ధికి పెద్దపీట వేస్తూ సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో అవసరమైన నిధులు సాధిస్తున్నట్లు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూ%శీ%కుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం గజ్వేల్ లోని ఢిల్లీ వాలా హెూటల్ సమీపంలో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గజ్వేల్ ఎమ్మెల్యే కెసిఆర్ పేద ప్రజలను కలవడం కష్టంగా మారిందని, దీంతో అసంపూర్తి దశలో నిలిచిపోయిన అభివృద్ధి పనులపై దృష్టి సారిస్తున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేస్తుండగా, త్వరలోనే రేషన్ కార్డులు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. లాటరీ పద్ధతిన ఎంపిక చేసిన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు అంశాన్ని కలెక్టర్ దృష్టికి తేనున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వ పాపాలు, నాయకుల స్వార్థం ఫలితంగా ఇండ్లు కేటాయించినప్పటికీ అప్పగించలేదని అన్నారు. కేవలం గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కమిషన్ల కోసమే నిర్మాణాలు చేపట్టగా, ప్రయాణికులకు అందుబాటులో లేకుండా బస్టాండ్ నిర్మాణం చేపట్టి వృధాగా వదిలేసినట్లు తెలిపారు. అంతేకాకుండా గజ్వేల్, ప్రజ్ఞాపూర్ బస్టాండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తిచేసి అందుబాటులోకి తేనున్నట్లు చెప్పారు. నిర్మాణాల్లో నాసిరకం పనులు చేపట్టడంతో పదేళ్లు కాకుండానే పగుళ్లు ఏర్పడుతుండగా, చిన్నపాటి వర్షానికి సమీకృత భవనంలో నీరు నిలుస్తున్నట్లు పేర్కొన్నారు. గజ్వేల్ ఎమ్మెల్యే కెసిఆర్ సహకరించనప్పటికీ ప్రభుత్వ అనుమతితో పెండింగ్ లో ఉన్న 800లకు పైగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసినట్లు గుర్తు చేశారు. గజ్వేల్ ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారానికి తన వంతు పూర్తి సహకారం ఉంటుందని, అసంపూర్తి దశలో ఉన్న పనుల కోసం నిధుల మంజూరీకి ప్రతిపాదనలు సిద్ధం చేసి సీఎం రేవంత్ రెడ్డికి దృష్టికి తెచ్చినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, సుఖేందర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శులు మొనగారి రాజు, రాములు గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కరుణాకర్ రెడ్డి, నర్సింహారెడ్డి, యాదగిరి, నేతలు సమీర్, సుభాష్ చంద్రబోస్, రామచంద్ర చారి, జంగం రమేష్ గౌడ్, ఆజ్గర్, సబ్బని నరేష్, అజ్గర్, చెప్యాల శేఖర్, సురేష్, ఎక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గానికి సన్మానం

తొలిఅడుగు, గజ్వేల్, మే 07 : సిద్దిపేట జిల్లా గజ్వేల్ శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయం వద్ద బుదవారం ఆర్యవైశ్య మహాసభ గజ్వేల్ మండల, పట్టణ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం మహెూత్సవం వైభవంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న మర్కుక్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గుండా శ్రీనివాస్ ఆధ్వర్యంలో గజ్వేల్ మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు జగ్గయ్య గారిశేఖర్, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ అధ్యక్షుడు అత్తెల్లి శ్రీనివాస్, ఆర్యవైశ్య మహాసభ గజ్వేల్ మండల, పట్టణ అధ్యక్షుడు గౌరీ శంకర్, కార్యవర్గ సభ్యులను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు,ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్, మర్కుక్ మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రపంచ అథ్లెటిక్స్ దినోత్సవం

- సీనియర్ జాతీయ హాకీ క్రీడాకారులు బండ శ్రీనివాస్ కు ఘన సన్మానం.

తొలిఅడుగు, హుజురాబాద్, మే 07 : ప్రపంచ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని జమ్మికుంట లోని గాంధీ చౌరస్తా లో సీనియర్ క్రీడాకారులు కేక్ కటింగ్ చేసి ఘనంగా ప్రపంచ క్రీడా దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా సీనియర్ జాతీయ హాకీ క్రీడాకారులు మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గత నాలుగు ప్రశాబ్దాలుగా జమ్మికుంట, హుజరాబాద్ ప్రాంతాలలో ఉన్న క్రీడాకారులు రాష్ట్ర జాతీయ అంతర్జాతీయ పోటీలలో పాల్గొని ఎన్నో పతకాలు సాధించిన ఘనత ఉందన్నారు. క్రీడాల పట్ల ఆసక్తి ఉన్నవారికి ఎల్లవేళలా మా సహాయ సాకారాలు అందిస్తామని తెలిపారు.

అనంతరం జాతీయ క్రీడాలరులు బండ శ్రీనివాస్, రామ్ రాజా బాబు, అంబాల ప్రభాకర్ (ప్రభు) లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రామ్ శ్రీనివాస్, డి కె స్వామి, కుమార్, ఎగిత అశోక్, గండికోట సమ్మయ్య, రామ్ శ్రీనివాస్, తిరుపతి శ్రీనివాస్, కొలుగూరి సురేష్ ,నరేష్, శ్యామ్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.







# భారత సైన్యం ఎప్పుడూ పిలిస్తే అప్పుడు వెళ్ళడానికి సిద్ధంగా ఉన్నాము విశ్రాంత సైనిక దళం

తొలిఅడుగు, జనగామ, మే 07 : పహల్గాం లో ఏప్రిల్ 22వ నెల రోజున జరిగిన పాశవిక చర్యకి ప్రతికార చర్యగా భారత సైన్యం ఈ రోజున 9 ఉగ్ర స్థావరాలపై దాడి చేసి మట్టుపెట్టిన భారత వీర సైన్యానికి విజయకేతనం తెలియజేస్తూ వారికి సంఘీభావంగా ఈరోజు ప్రతి ఒక్క భారతీయుడు భారతదేశ సౌభ్రాతృత్వానికి మరియు రక్షణకి అండగా నిలబడాలని అది మన కర్తవ్యం గా భావించాలని తెలియజేసిన విశ్రాంత ఆర్మీ సైనికుడు రాష్ట్ర విశ్రాంత ఆర్మీ సైనికుల యొక్క సమాఖ్య అధ్యక్షుడు శ్రీ మాచర్ల బిక్షపతి భారత సైన్యం ఏ పరిస్థితిలోనైనా మా యొక్క అవసరం ఉందని భావిస్తే మేము తప్పనిసరిగా మా యొక్క సేవలను అందిస్తామని మేము మా ఇంటిలో ఒక బ్యాగ్ ఎప్పటికీ రెడీ చేసుకుని సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు వారు మాట్లాడుతూ..

భారతదేశ పర్యాటకులను అమానుషంగా ఎటువంటి పాపాన్ని తెలియని అమాయక కుటుంబ సభ్యులను క్రూర వ్యక్తులు కిరాచక సంస్థ యొక్క పాశవిక చర్యలకి కొంతమంది మహిళల యొక్క సింధూరాన్ని దూరం చేయడంతో భారతదేశ సైన్యం రక్తం ఉడికిపోతూ వారికి తగినంత త్వరగా బుద్ధి చెప్పాలని ఉద్దేశంతో కేవలం 15 రోజుల్లోనే ఆపరేషన్ సింధూర్ పేరుతో సామాన్య పౌరులకి ప్రజలకి ప్రభుత్వానికి ఎటువంటి అపాయాన్ని చేకూర్చకుండా కేవలం ఉగ్ర సంస్థలనే గురి చూసి వారి యొక్క స్థావరాలను ధ్వంసం చేసిన భారత సైన్యానికి అనేక అభినందనలు తెలియజేస్తున్నాం . కానీ మనలాగా కాకుండా వారు సామాన్య పౌరులని అమాయక వ్యక్తులని గురి చేసుకుని అనేకమార్లు భారతదేశంలో దాడి చర్యలు చేయడం చాలా దారుణమని అన్నారు. మన భారతదేశంలో ఇప్పటికీ 1947 నుంచి ఇప్పటివరకు ఎన్నోసార్లు ఉగ్రచర్యలను చేపట్టి మన యొక్క ఓపికని పరీక్షించారు. కాబట్టి వారికి తగిన రీతిలో బుద్ధి చెప్పాలని ఈ యొక్క ఆపరేషన్ సింధూర్ కాకుండా మొత్తం ఉగ్రవాదాన్ని పాతాళానికి తొక్కే విధంగా మన భారత సైన్యం ప్రస్తుతం ప్రణాళికలను తయారు చేస్తుంది. ప్రపంచ దేశాలన్నీ కూడా మన యొక్క సైన్యానికి మద్దతుగా నిలుస్తున్నాయి.అమెరికా లాంటి దేశాలు కూడా మనకి సహాయాన్ని సహకారాన్ని సపోర్ట్ ని అందిస్తున్నాయి . భారతదేశం యొక్క ముఖ్య ఉద్దేశం దేశం లో శాంతి నెలకొల్పాలని ఇలాంటి ఉగ్ర స్థావరాలన్నింటిని నాశనం చేయడం ద్వారా ప్రపంచ శాంతి నెలకొంటుందని ఈ యొక్క ఆపరేషన్ సింధూర్ యొక్క ముఖ్య ఉద్దేశం మన భారత వనితల యొక్క సింధూరాన్ని దూరం చేసిన దుర్మార్గులకు గుణపాఠం చెప్పే విధంగా వారి యొక్క సంస్థలు అన్నిటిని నాశనం చేయడం ఆపరేషన్ సింధూర్ యొక్క ముఖ్య ఉద్దేశం అదేవిధంగా మన భారతదేశంలోని ప్రతి పౌరుడు భారతదేశం యొక్క రక్షణకి బాధ్యత ఉన్నతికి భారతదేశము యొక్క సంస్కృతికి ఎప్పుడు పాటుపడాలని తెలుపుతూ ఇలాంటి గర్వించదగ్గ ఉద్వేగబరిత మైన రోజుని ప్రతి ఒక్కరు సంబరంగా విజయ ఉత్సాహంగా ఒక పండుగలాగా జరుపుకోవాలని అది ఒక భారతీయునిగా కర్తవ్యం గా భావిస్తున్నాను. ఈ సందర్భంగా ఈ యొక్క విజయ దినోత్సవం పురస్కరించుకొని ఈరోజు సాయంత్రం ఏడు గంటలకి జనగామ చౌరస్తా నందు విజయోత్సవాలను సంబరంగా జరుపుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయుష్మాన్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ జైన రమేష్ మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ ఒక విజయ ఉత్సవమని భారత దేశ పౌరునిగా గర్వించదగ్గ విషయమని ఇలాంటి ఉద్వేగ ఫలితమైన రోజును మనం మన పుట్టినరోజు కంటే ఘనంగా జరుపుకోవాలని అది మన కర్తవ్యం గా బాధ్యతగా భావించాలని దేశం యొక్క సమగ్రతకు రక్షణకి ఎల్లప్పుడూ ప్రతి భారతీయుడు కట్టుబడి ఉండాలని అవసరం వస్తే దేశం కోసం మన ప్రాణాలను కూడా పణంగా పెట్టి దేశ భద్రత కోసం పోరాడాలని తెలియజేస్తూ ఈరోజు జరిగిన ఆపరేషన్ సింధూర్ నందు పోరాడిన భారత సైన్లకు వీర జవాన్లకు అభినందనలు తెలియజేస్తూ పాకిస్తాన్ ఉగ్ర సంస్థలకు గట్టి సవాల్ని విసురుతూ భారతదేశ రక్షణ యొక్క స్థాయిని ఎంత గొప్పదో ప్రపంచ దేశాలకి తెలియజేస్తూ ప్రపంచ దేశాల అందరి మన్ననలను పొంది ప్రపంచ పటంలో మన యొక్క కీర్తి పతాకాలను పెంచుకుంది అని తెలియజేశారు. ఈ







కార్యక్రమంలో విశ్రాంత సైనికుల జిల్లా సమాఖ్య అధ్యక్షులు రవీందర్ రెడ్డి, కోశాధికారి యూసుఫ్ విశ్రాంత సైనికులు కుమార్ యాదవ్ వెంకన్న ప్రభాకర్ మరియు ఆయుష్మాన్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ జైన రమేష్, డాక్టర్ గౌతమ్ రెడ్డి, బద్రీనాథ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## భారత సైనికులు చేస్తున్న యుద్ధానికి ఎర్త్ ఫౌండేషన్ జాతీయ జెండాల ప్రదర్శనతో మద్దతు..



తొలిఅడుగు, జనగామ, మే 07 : పాకిస్తాన్ ఉగ్ర సంస్థలపై భారత సైనికులు చేస్తున్న యుద్ధానికి మద్దతుగా ఈరోజు జనగామ జిల్లా కేంద్రంలో ఎర్త్ ఫౌండేషన్ జాతీయ జెండాలతో నినాదాలు చేస్తూ దేశం కోసం అవసరమైతే యుద్ధంలో పాల్గొనడానికి కూడా సిద్ధం అని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ వైద్యులు డా రాజమౌళి, డా ప్రీతి దయాళ్ పాల్గొని యువత దేశం కోసం ఆలోచించి, సైనికులకు మద్దతుగా కార్యక్రమాలు నిర్వహించేలా ఎర్త్ ఫౌండేషన్ చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయం అని తెలిపారు, యువత మాదకద్రవ్యాల జోలికి, బెట్టింగ్ జోలికి పోకుండా భవిష్యత్తు బాగుపడేలా , ఉన్నత లక్ష్యాలను సాధించాలనే పట్టుదలతో ముందుకు పోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్త్ ఫౌండేషన్ డైరెక్టర్ మంగళంపల్లి రాజు, ముద్రబోయిన రాజు, ఆంజనేయులు, నల్ల రాహుల్ తదితరులు పాల్గొన్నారు..

## ఎర్త్ ఫౌండేషన్ జనగామ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ విజేత ఓబులకేశ్వపూర్...

**– బహుమతులు ప్రదానం చేసిన జనగామ ఎమ్మెల్యే పల్లారాజేశ్వర్ రెడ్డి..**



తొలిఅడుగు, జనగామ, మే 07 : జనగామ జిల్లా కేంద్రంలో ఎర్త్ ఫౌండేషన్ జనగామ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ ఎర్రగొల్లపహాడ్ వర్సెస్ ఓబులకేశ్వపూర్ గ్రామాలకు జరగగా ఓబులకేశ్వపూర్ విజేతగా నిలిచింది, రెండవ బహుమతి ఎర్రగొల్లపహాడ్ గ్రామం గెలుచుకుంది.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరై యువత గంజాయికి, బెట్టింగ్ కు బానిస కాకుండా ఎర్త్ ఫౌండేషన్ చేస్తున్న కార్యక్రమాలను అభినందించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డా రాజమౌళి, డా ప్రీతి దయాళ్, జారిపోతుల పరిశరామ్, మాజీ కౌన్సిలర్లు ముత్యాల దయాకర్, బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు తాళ్ల సురేష్ రెడ్డి, మాషి, గుర్రం నాగరాజు, కొమ్ము రాజు, సంపత్, కృష్ణ, వి ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నల్ల రాహుల్, కౌశిక్, బిట్ల చిన్న, నిహారిక, స్వప్న, ఎర్త్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి 333 వ ఆరాధన మహోత్సవం



తొలిఅడుగు, జనగామ, మే 07 : జనగామ జిల్లా కేంద్రంలో శ్రీ సంతోషిమాత ఆంజనేయ స్వామి దేవస్థానం లో కొలువైన కాలజ్ఞాన కర్త విశ్వబ్రాహ్మణ కులదైవం అయినటువంటి శ్రీ గోవిందామాంబ సమేత శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి 333 వ ఆరాధన( జయంతి) మహోత్సవాన్ని అంగరంగ మహా వైభవంగా నిర్వహించినారు ముందుగా స్వామివారు అమ్మవార్ల విగ్రహాల కు ఆలయ ప్రధాన అర్చకులు పారునంది శ్రీనివాస్ శర్మ గారి కరకమలములచే అభిషేకము అలంకరణ పూజాది కార్యక్రమాలు నిర్వహించగా ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీ దీగోజు విజయ నరసింహ చారి దంపతులు కార్పెంటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు దీగోజు అనిత సాంబాచారి దంపతులు మరియు ఉపాధ్యక్షులు బత్తోజు మహేశ్వరి సిద్ధిరాములు దంపతులు అలాగే సంఘ పెద్దలు మైలారం రేణుక దామోదరచారి దంపతులు, చెల్లోజు కీర్తన నవీన్ చారి దంపతులు, మంద్రోజు ఉమారాణి కర్ణాకర్ దంపతులు, కాసోజు జ్యోతి సంతోష్ దంపతులు, ముమ్మాడి సంతోషిని గణేష్ దంపతులు చాలామంది భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

## ప్రేమ పేరుతో మోసగించిన యువతి.



తొలిఅడుగు, హుజురాబాద్, మే 07 : జమ్మికుంట పట్టణంలో ని రైల్వే స్టేషన్ లో ఇంటర్ సిటీ సూపర్ ఫాస్ట్ రైలు కింద పడి ఓ యూవకుడు ఆత్మహత్య చేసుకున్నాడు . స్థానికులు తెలిపిన వివరాలప్రకారం ఇల్లంతకుంట గ్రామానికి చెందిన మొగిలి – రాజేశ్వరి దంపతుల కుమారుడు ఐలేష్ ( 25 ) ఇంట్లోనుంచి మధ్యాహ్నం సికింద్రాబాద్ వెళ్తున్న అని చెప్పి జమ్మికుంట రైల్వే స్టేషన్ కి వచ్చాడు . రైల్వే స్టేషన్ లో సెల్ఫీ వీడియె తీసుకుంటూ నేను 8 సంవత్సరాల నుంచి ప్రాణంగా ప్రేమించిన అమ్మాయి నన్ను మోసం చేసి వేరే అతన్ని వివాహం చేసుకుంది అని . అమ్మాయి తలితండ్రులు అమ్మాయి నన్ను మోసం చేసారని నన్ను పెళ్లి చేయుకుంటాను అని చెప్పి మా ఇంట్లో వుంది నేను వాళ్ళ ఇంటికి వెళ్ళేవాడినని నన్ను నమ్మించి మోసం చేసారని అమ్మానాన్న నేను చనిపోతున్న నన్ను మాత్రం వాళ్ళ ఇంటి దగ్గర వేయండి న శవాణ్ణి వారి పైన కేసులు పెట్టండి నాలా ఇంకెవరికి మోసం జరగదని ఏడుస్తూ రైలు కింద తలపెట్టి మరణించిన సెల్ఫీ వీడియో తీసుకున్నాడు ప్రేమవ్యవహారం వల్లనే ఆత్మహత్య కు పాల్పడ్డామని స్థానికులు తెలిపారు ఈ విష్యం తెలుసుకున్న ఆర్ పి ఫ్ అధికారులు కేసు నమోదు చేసి పంజనమా చేసి పార్థివ దేహాన్ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు .

## దేవాలయాలను దేశాన్ని రక్షించుకోవాల్సింది మనమే : చిన్న జీయర్ స్వామి



తొలిఅడుగు, గజ్వేల్, మే 07 : 700 సంవత్సరాల దేవాలయ నిర్మాణంలో పాల్గొనడం సంతోషం మర్కుక్ మండలం వరదరాజ పూర్ గ్రామంలో బునీల సమేత వరదరాజస్వామి ఆలయ పున ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా యంత్ర ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న చిన్న జీయర్ స్వామి మేడ్చల్ మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ లు ఈ సందర్భంగా మాట్లాడుతూ సనాతన ధర్మాన్ని దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. మనం ఖర్చు చేసే దాంట్లో ఎంతో కొంత దేశానికి దేవాలయాలకు ఇచ్చి మన ధర్మాన్ని కాపాడుకోవాలన్నారు. రూమ్ నగరం కంటే ముందే ఈ దేవాలయం నిర్మించబడ్డదని 700 సంవత్సరాల క్రితం గూడ వంశస్థులు ఈ దేవాలయాన్ని నిర్మించాలని కంచిలో దేవాలయం లో జరిగే ప్రతి కంకర్యాలు ఇక్కడ జరుగుతున్నాయని అన్నారు. గుడులు కొత్తవి కట్టడం కాదని పాత దేవాలయాలనే పున ప్రతిష్ట చేసి వాటిని కాపాడుకోవాలన్నారు. ప్రభుత్వాలు దేవాలయాల అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి కానీ అలా కావడం లేదన్నారు. దేవాలయాల నుండి కులవృత్తులు, సబ్బండ వర్గాలు అభివృద్ధి కాబట్టి అన్నారు. 700 సంవత్సరాల పూర్వం నిర్మించబడ్డ ఆలయానికి పున ప్రతిష్ట కార్యక్రమానికి రావడం తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని ఇందులో పాల్గొన్న ప్రతి ఒక్కరూ ధన్యత పొంది భగవంతుని ఆశీస్సులు నిండుగా ఉంటాయన్నారు. మరో వెయ్యి సంవత్సరాలు కాలానికి ఈ దేవాలయం పున ప్రతిష్ట కార్యక్రమం నాంది పలకను ఉందన్నారు. పురాతన దేవాలయానికి తన వంతుగా లక్ష పది వేల విరాళం ఇచ్చారు. గతంలో ఇక్కడ జరిగిన సాంస్కృతిక వైభవ వానికి ఆనవాళ్లు స్పష్టంగా కనిపిస్తున్నాయని వాటిని నాలుగు సంవత్సరాల్లో గా పూర్తి హంగులతో పూర్వ వైభవం తీసుకొచ్చేలాగా కృషి చేయాలని అన్నారు. దేశంలో జరుగుతున్న దాడులపై ప్రతి ఒక్కరు స్పందించాలని దేశాన్ని ఎవరైనా విచ్ఛిన్నం చేయాలని చూస్తే కులమత వర్ణ వర్గ తేడా లేకుండా దేశం వైపు చూసేందుకే భయపడాలా చేయాలన్నారు. మేడ్చల్ మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ దేవాలయాల ద్వారానే క్రమశిక్షణ ధర్మం అలవర్చుకొని మంచి పౌరులుగా తీర్చిదిద్దబడతారని దేవాలయాల పునః ప్రతిష్ట కార్యక్రమం ద్వారా ఈ వైభవాన్ని రాబోయే తరాలకు అందించే బృహత్తర కార్యక్రమాన్నీ నిర్వహిస్తున్న నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. మరి కొంతమంది భాగస్వామ్యమై ఈ కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకుపోవాలన్నారు. దేవాలయాలు బాగుంటేనే మన ఇల్లు మన గ్రామం మన దేశం బాగుంటుందని దేవాలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాల్పడాలని అన్నారు. గత ఐదు నెలల నుండి గ్రామస్తుల సహకారంతో ఎర్రవల్లి గ్రామానికి చెందిన ఎంపీటీసీ ధనలక్ష్మి కృష్ణ నిరంతర శ్రమ చేయడం మూలంగా అందుకు ఆయనకు ప్రత్యేకంగా చిన్న జీయర్ స్వామి సన్మానించి ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి ఆలయ చైర్మన్ గోపాలకృష్ణ శ్రీనివాస్చార్యులు వరదరాచార్యులు పురుషోత్తమాచార్యులు గోపాల్ వరుణ్ వర్ధనాచార్యులు వేణు పంతులు నరేష్ ప్రవీణ్ నవీన్ కప్పర ప్రసాదరావు డాక్టర్ ఆకుల నరేష్ బాబు అంతనీ నరసింహులు బ్రహ్మానందరెడ్డి రామకృష్ణారెడ్డి చారి గురు బాల బ్రహ్మాచార్యులు స్థపతి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ మండల పార్టీ ఆధ్వర్యంలో సంబురాలు.



తొలిఅడుగు, గజ్వేల్, మే 07 : జమ్ము కాశ్మీర్ లోని పహల్గాం ప్రదేశానికి వెళ్లిన టూరిస్టులను అతి దారుణంగా కాల్చి చంపిన ఉగ్రవాదులను భారత సైనికులు మట్టుబెట్టిన తీరు సరైనదని మండల బిజెపి నాయకులు తెలిపారు. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ కు బుద్ధి వచ్చేలా తీవ్రవాద సంస్థలను ఉగ్రవాదులను ఏరి పారేయాలి ప్రధానమంత్రి మోడీ కృషి ఎంతో ఉందన్నారు. ఉగ్రవాదులు తీవ్రవాదులు మన దేశం వైపు చూడాలి అంటేనే శరీరంలో వణుకు పుట్టేలా చేశారని తెలిపారు. భారత్ సైనికులకు దేవుడు అండగా నిలవాలని దేశ ప్రజలంతా పూజలు ప్రార్థనలు చేయాలి అని అన్నారు. రాగ ద్వేషాలు పక్కనపెట్టి కులాలు మతాలు రాజకీయాలకు అతీతంగా ఇలాంటి సమయంలో దేశం వైపు మనమంతా నిలబడాలి అని అన్నారు. ఉగ్రవాదులను చంపే వరకు ఆపరేషన్ సింధూర్ కొనసాగించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బొప్పిడి సుధాకర్ రెడ్డి,దిండి నాగరాజు గౌడ్, మఠం మహిపాల్ యాదవ్, రంగు ప్రదీప్ గౌడ్, కిచ్చిగారి పాండు, నూక బద్రి, ఎర్రబస్సీ రెడ్డి, ఎర్రవల్లి వెంకటేష్ గౌడ్, ముడుసు నరేందర్ రెడ్డి, ముడుసు యశ్వంత్ రెడ్డి, మంకీ యాదగిరి, బబ్బురి వెంకటేష్ గౌడ్, మణికాంత్ పటేల్ ,సాయి ప్రకాష్ , కటిక రాము, డ్యాగల సునీల్, ఎర్రవల్లి మధు గౌడ్ ,ప్రవీణ్ గౌడ్ ,వడ్డరి మహేష్, తదితరులు పాల్గొన్నారు.